హర్షించదగ్గ యత్నం అయితే....

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పానిపు బంధాలనుండి విముక్తి కావడానికి భారత ప్రజలు 1930 లో పాల్గొనిన స్వాతంత్ర్య సమరాన్ని, హింసా హింసల పరిణామాల్లో ప్రాణాలొడ్డి పోరాడిన భారతీయుల చిత్రణనూ ఇతి వృత్తంగా తీసుకొని ప్రముఖ సినీ నటుడు శ్రీ కె జగ్గయ్య ఒక ఫీచర్ చిత్రాన్ని నిర్మించి 'విశాలాంధ్ర ప్రజాకోటికి విప్లవాభినందనలతో సమర్పించబోతున్నా'రని పత్రికల్లో వచ్చిన ప్రకటనూ ప్రతి ఒక్క దేశభక్తుడూ ఎంతో ఆనందపడ్డాడు

'జాగృతి చిత్ర' పతాకం క్రింద నిర్మించబడుతున్న ఈ స్వాతంత్ర్యోద్యమ చిత్రానికి "పదండి ముందుకు" అని పేరు పెట్టడం ఎంతో సముచితంగా వుండటమేగాక దేశప్రజలను ముందుకు పొగి పడండనే విప్లవశంఖం పూరించి నట్లున్నది

దేశభక్తి ప్రబోధకమైన ఇతివృత్తం గల ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతను అభ్యుదయ భావాలుగల యువ దర్శకుడు శ్రీ బి విఠలాచార్యకు పూగారికి శ్రీ జగ్గయ్యగారు అప్పగించడంకూడా సముచితంగా వుంది

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి పదునాలుగేండ్లు పూర్తి అయినప్పటికీ, దేశం స్వాతంత్ర్యంకోసం మన ప్రజలు సాగించిన పోరాటాన్ని, ఆ పోరాటాన్ని అణచివేయడానికి బ్రిటిషు సామ్రాజ్యవాదులు ప్రయోగించిన దౌష్ట్య నిర్బంధవిధానాన్ని, మనప్రజలు భరించిన కనీరీతమైన కష్టనష్టాలను, మన స్వాతంత్ర్య వీరులు ప్రదర్శించిన ధైర్యోత్సాహాలు, చేసిన త్యాగాలు - వీటన్నింటినీ కండ్లకుగట్టినట్లు చిత్రించిన పక్షం యింతవరకూ రాకపోవడం శోచనీయం.

పవిత్ర లక్ష్యమైన దేశ స్వాతంత్ర్యాన్ని సైతం కిరాతకమైన పరాయి పాలకులపై వీరోచితంగా ప్రజలు పోరాడిన ఘటనలే ప్రధానంగా వుండే, ఇలాంటి చిత్రంలో శృంగారానికీ, హాస్యానికీ ప్రేక్షకుల తహతహలూ అట్టే కావుండవనీ, అందువలన వ్యాపార దృష్ట్యా చిత్రం జయప్రదం కాకపోవచ్చునీ పిరికితనం చాలమంది నిర్మాతలలో ఇంత వరకూ వెనుకాడివుండ వచ్చు

కనీస్థాల తరబడి విదేశ సామ్రాజ్యవాదుల విపరీతదోపిడీకి గురై ఎన్నో మూడ నమ్మకాలతో వెనుకబడివున్న మనదేశాన్ని ఆర్థికంగానూ, సాంఘికంగానూ పునర్నిర్మించుకొని, సోషలిజానికి పురోగమించాలనే లక్ష్యాన్ని నేడు పుంచుకున్న మనకు నేడుఎంతో మంది నిస్స్వార్థరులైన దేశభక్తులు, త్యాగాలకు సిద్ధపడే విప్లవ భావాలుగల యువతీయువకులు అవసరం "పదండి ముందుకు" లాంటి దేశభక్తి ప్రబోధితమైన చిత్రం, మనవీరుల అఖండత్యాగాలను చక్కగా చిత్రించి, నేటి యువతరాన్ని ఉత్తేజపరచే చిత్రం ఇందుకు ఎంతగానో తోడ్పడుతుందనడంలో సందేహంలేదు

ఇలాంటి ఆదర్శకృషికి పూనుకొన్న శ్రీ జగ్గయ్య, 'జాగృతిచిత్ర' సంస్థ నిర్వాహకులు ఎంతగానో అభినందనీయులు

అయితే ఈ చిత్రానికి ముగ్గురు కాంగ్రెసు మంత్రుల ప్రారంభోత్సవం జరపడం, పరిగ్గా జనరల్ ఎన్నికలముందే తర్వాతనే చేసి విడుదలచేయడానికి నిర్ణయించుకోవడం వలన ఈ చిత్రాన్ని కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారంలోకం ఉద్దేశించబడిందేమోనన్న అనుమానం, సందేహాలు పలువురిలో కలగుతున్నాయి

పైపెచ్చు శ్రీ జగ్గయ్య కాంగ్రెసు అభ్యర్థిగా పబ్బ ఎన్నికల్లో పోటీ చేయడలచారనే వార్త ఈ అనుమానాన్ని మరింత హెచ్చించింది

దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన ఘనత ఒక్క కాంగ్రెసుదే కాదన్న విషయం అందరికీ తెలిసిందే స్వాతంత్ర్య ఉద్యమంలో తీవ్రంగా కృషి చేసి నేడు కాంగ్రెసుపార్టీలో లేని వారు అనేకమంది వున్నారు ఉదాహరణకు నేటి ఆంధ్ర శాసనసభలో పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెసుకు ప్రధాన ప్రతిపక్షంగా వున్న కమ్యూనిస్టుపార్టీకి నాయకులైన శ్రీ సుందరయ్యగారు తన 16 వ యేటనే సత్యాగ్రహ ఉద్యమంలోచేరి, జైలు శిక్షను అనుభవించి ఆ తరువాత సాగిన స్వాతంత్ర్య, ప్రజా ఉద్యమాల్లో ప్రముఖపాత్ర నిర్వహించారు అలాగే అనుదినమూ భగత్ సింగ్, పంజాబుగదర్ వీరులు, బెంగాల్ విప్లవకారులు - ఇంకా ఎందరెందరో కాంగ్రెసు సభ్యత్వం లేకుండానే తమ ఆకంఠిత త్యాగాలతో స్వాతంత్ర్యోద్యమానికి అశేష ప్రజానీకాన్ని ఉత్తేజపరచారు నేడు సర్వోదయా ఉద్యమంలో పనిచేస్తున్న ఆచార్య వినోబా భావే, జయప్రకాశ నారాయణగార్లు, అనేక సంవత్సరాల పాటు అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా వుండి నేడు కాంగ్రెసును త్యజించి స్వతంత్రులైన ఆచార్య కృపాలనీ, ఇతర సోషలిస్టు నాయకులు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించినవారే అంతేకాదు నేడు ప్రధాని నెహ్రూజీ పట్టి అభివృద్ధి నిరోధక పార్టీగా పేర్కొనబడిన స్వతంత్ర పార్టీ నాయకులైన రాజాజీ, రంగాగార్లు, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖంగా పాల్గొని త్యాగాలు చేసినవారే.

ఇది ఇలావుండగా నేడు ఆంధ్ర కాంగ్రెసుపార్టీకి నాయకుడై ముఖ్యమంత్రి పదవిని నిర్వహించుతున్న శ్రీ దామోదరం సంజీవయ్యగారికీ, సురికొంతమంది సంస్థులకూ స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం మైనాలేనివిషయమూ, స్వాతంత్ర్యోద్యమానికి, కాంగ్రెసుకు బద్ధశత్రువులుగా వున్న చల్లపల్లి రాజాలాంటి వారు కాంగ్రెసులో నేడుప్రముఖ స్థానంలో వున్న విషయంకూడా అందరికీ తెలిసిందే

అందువలన స్వాతంత్ర్య ఉద్యమాన్ని కాంగ్రెసుపార్టీ గుత్తసొమ్ముగా చిత్రించి, ఆ పార్టీ పేటి రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా తమ చిత్రాన్ని నిర్మించి, ఆ పార్టీకి ఎన్నికల్లో ప్రచార సాధనంగా ఉపయోగించడమే దృష్టి శ్రీ జగ్గయ్యగారికి, ఆ సంస్థ నిర్వాహకులకులేదని విశ్వసించుతున్నాం కొందరిలో ఏర్పడిన అనుమానాలకు తావులేకుండా ఆ చిత్రంలోని ఇతివృత్తం వుండగలదని నమ్ముతున్నాం

యావద్భారత జాతిని ఉత్తేజపరచే విధంగా మన స్వాతంత్ర్యయోధుల వీరగాథను చిత్రించి, నవభారత నిర్మాణానికి, సోషలిస్టు సమాజ లక్ష్యానికి మన ప్రజలు పురోగమించడానికి సహాయపడే విధంగా తన "పదండి ముందుకు" చిత్రాన్ని రూపొందించి శ్రీ జగ్గయ్య తదితర ఫీచర్ నిర్మాతలకు ఆదర్శప్రాయులు కాగలరని ఆశిద్దాం

మరారీ ఫిలింఉత్సవాలు

ప్రతి యేడాదీ మరారీ ఫిలిం ఉత్సవాలను జరపాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆలోచించుతోంది మొదటి ఉత్సవం 1962 మార్చి 31 వ తేదీన ఆరంభమవుతుంది

ఈ ఉత్సవాలలో సంతృప్తియే ప్రణాళికలో మహారాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రూపాయలను కేటాయించుతోంది మరాఠీ చిత్రాలతో అంతగా మార్కెట్టులే పోయినప్పటికీ ఆ భాషలో ఉత్తమ చిత్రాలు వస్తున్నాయి అందువలన చిత్రపరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రతి యేడాదీ నగదుబహుమానంలో ఉత్తమ చిత్రాలకు బహుమతులను ప్రదానం చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఇండొనీషియాలో భారత చిత్రోత్సవాల విజయం

ఇండొనేషియా రాజధాని జకార్తాలో యిటీవల జరిగిన భారతీయ ఫిలిం ఉత్సవాలు అత్యంత జయప్రదమైనాయనీ, ఇండొనేషియా భారతీయ చిత్రాలకు చక్కటి మార్కెటు కాగలదనీ అక్కడ నుండి వచ్చిన వారు తెలుపుతున్నారు

ఆ స్టుడియ లేదీన వైజయంతిమాల, దిలీప్‌కుమార్‌లు నటించిన 'నయాదౌర్' హిందీ చిత్రంతో ఉత్సవాలు ప్రారంభమైనాయి

ఈ ఉత్సవాలకు వెళ్ళిన భారతీయ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ ఎల్ శ్రీనివాసన్ మద్రాసులో మాట్లాడుతూ ఇండొనేషియాకు భారతీయ చిత్రాల ఎగుమతిని హెచ్చించవలసిన అవశ్యకతను గురించి తెలిపారు

దిగుమతి నిబంధనలను సులభంచేయడం ద్వారా ఫిలిం చిత్రాల ద్వారా విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించేందుకు చక్కటి అవకాశంగలదనీ అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు

కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం

జూపిటర్ పిక్చర్స్‌వారి తెలుగు చిత్రం "కన్యకాపరమేశ్వరి మహాత్మ్యం" సెప్టెంబరు 18 వ తేదీ విశాఖపట్నంలో విడుదల చేస్తారని తెలుస్తోంది

అంజలీ పిక్చర్సువారి 'సువర్ణసుందరి' (హిందీ) చిత్రంలో డెయిసీ యిరాని

శ్రీ భూఫిలిమ్స్‌వారి తదుపరిచిత్రం

'నమ్మినబంటు' చిత్రాన్ని నిర్మించిన శ్రీభూఫిల్మ్స్ అధినేత శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి ఒక సాంఘికచిత్రాన్ని నిర్మించబోతున్నారు ఈ చిత్రానికి శ్రీ బి యస్ రెడ్డి దర్శకత్వం వహించగలరని తెలుస్తోంది

'దేశద్రోహి'

మాతృశ్రీ పిక్చర్స్ పతాకం క్రింద శ్రీ వల్లభనేని సురేష్‌బాబు దేశద్రోహి అనే (డబ్బింగ్ చిత్రం) జానపద చిత్రాన్ని నిర్మించుతున్నారు చిత్రంలో బి యస్ సరోజ, కుచలకుమారి, బాబూయి మీనాక్షి, రీటా, ప్రేమ నజీర్ నటించుతున్నారు ఈ చిత్రానికి దర్శకులు శ్రీ జి ఆర్ రావు సంగీతం దక్షిణామూర్తి మాటలు సుమారధి నిర్మాతలు శ్రీ యం కులశేఖర్, శ్రీ వి కృష్ణారెడ్డి ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు

'అమూల్య కానుక'

మహేశ్వరి పిక్చర్స్ వారు తయారు చేసిన డబ్బింగ్ చిత్రం 'అమూల్య కానుక' విడుదలకు సిద్ధంగా వుంది

పద్మిని, యమ్ కె రాధ నటించిన ఈ చిత్రానికి దర్శకులు, భాగ్యాదిరెడ్డి, నిర్మాత శ్రీ టి జానకిరామ్,

చిత్ర సమీక్ష

ఫిరల్ ప్రొడక్షన్స్‌వారి

వరలక్ష్మీవ్రతం

యక్షిణి మాయవల్ల విడిపోయిన భర్తను వర లక్ష్మీ వ్రతాచరణవల్ల తిరిగి పొందినగాథయే "వరలక్ష్మీ వ్రతం"

మంత్రాలు, మాయలు, కన్నులు మిరుమిట్లుగొల్పే భక్తియుద్ధాలు, ఒళ్ళు పులకరించే భక్తిరసాన్ని తీయని పాటలతోనూ నిండిన ఈ చిత్రం వాటి పట్ల ఆసక్తిగల వారికి కనువిందు కలిగిస్తాయి

ధర్మపాలుని చిన్నరాణి, ఆమె తమ్ముడు విక్రముడూ (సత్యనారాయణ) కుట్రలన్నీ గర్భిణిగావున్న పెద్దభార్యను రాజ్యంలోభంచే అంతమొందించాలని ఒక మాంత్రికుని (రాజనాల)వల్ల ప్రయత్నించారు మంత్రి (మిక్కిలినేని) తెలివివల్ల అది విఫలమై మాంత్రికుడు అవమానం పొలయ్యాడు రాజును చంపి విక్రముడే రాజయ్యాడు

రాణిప్రసవించిన కుమారుణ్ణి వధించాలన్న విక్రముని ప్రయత్నం తెలిసి అక్కడ పరిచారికశిశువుపుంచి ఆ ప్రమాదంనుండి కూడా మంత్రి రాజకుమారుని కాపాడాడు కాని ఆ ప్రయత్నంలో మంత్రి మరణించాడు రాకుమారుడు కోటయ్య అనే రాజభక్తునివల్ల పెద్దవాడయ్యాడు అతడే ఉదయసింహుడు (శాంతారావు)

ఒకనాడు వేటసందర్భంగా విక్రముని కూతురు మణిమంజరి (కృష్ణకుమారి)ని ప్రమాదంనుండి రక్షించి రాకుమారి యొక్క సుర చూరగొన్నాడు వారు గాంధర్వవివాహం చేసుకొన్నారు

మణిమంజరి మాంత్రికుని కిరాతబడి వానిచే బంధింపబడి చాలా కష్టాలకు లోనైంది ఇక్కడ ఆమెను విముక్తురాలని చేసే యత్నంలో ఉదయసింహుడు ఒక యక్షిణివలలో చిక్కుకున్నాడు

తుదకు సదానందుడనే యోగివల్ల వరలక్ష్మీవ్రతాన్నించి మణిమంజరి ధర్మం పొందగలగుతుంది మాంత్రికుణ్ణి వధించటంతోనే, పళ్ళాలపుడైన విక్రముడు రాజ్యాన్ని ఉదయసింహుణ్ణి అప్పగించడంతోను కథ ముగుస్తుంది

దీని నిర్మాత, కథారచయిత, దర్శకుడు శ్రీ బి విఠలాచార్యగారు

అంజలీ పిక్చర్సువారి

సువర్ణ సుందరి (హిందీ)

వ్యవసురాతి మధురమైనసంగీతంతో ఆంధ్రదేశంలో వీరవిహారం సలిపిన "సువర్ణసుందరి"ని అంజలీ పిక్చర్సువారు హిందీలో నిర్మించారు ఇప్పుడీ హిందీ "సువర్ణ సుందరి"ని ఆంధ్రలో విడుదల చేయడం ప్రస్తుతం విజయవాడ సరస్వతీటాకీస్‌లో ప్రదర్శిస్తున్నారు

ఏనో కొన్ని చిల్లరపాత్రలు తప్ప ప్రధాన పాత్రధారులు పాతవారే చెప్పదగిన ముఖ్యమైనమార్పులు రెండున్నాయి జనుతుందు కాపగ్రస్తుడుగా శ్రీ రూపం ధరించినప్పటికీ పాత్రను హిందీప్రముఖతారశ్యామా, రాజకుమారిపాత్రనుకుంకుంధరించారు

ఇక కథ యథాతథంగా తీసినదేగనుక తిరిగి క్రొత్తగా చెప్పవలసిందేమీలేదు

తెలుగు టీటులే ప్రధానసూత్రధారులుగా తీసుబడిన హిందీ చిత్రాలు తక్కువ అయినా సాహసించి హిందీ భావాలుతీసి, సంగీతంలో తెలుగుదనం లేకుండా తీసివేయబడినవారు కాదని తెలిపినందుకు అభినందించాలి దీని దర్శకులు శ్రీ వి రామచంద్రగారు

తణుకులో 'ఛత్రపతి' ప్రొడక్షన్స్ స్థాపన

పశ్చిమగోదావరిజిల్లా తణుకులో ఆగస్టు 18 న "ఛత్రపతి ప్రొడక్షన్స్" అను నూతన ఫిలిం సంస్థకు, పట్టణ సినిమా ప్రేమిక సంఘాధ్యక్షులు శ్రీ కోట నారాయణమూర్తిగారిచే ప్రారంభోత్సవం జరిగింది ప్రొడ్యూసర్, ఫొటోగ్రఫీ డైరెక్టర్ అయిన శ్రీ కె హెచ్ రావు నాయుడుగారు మాట్లాడుతూ, యీ సంస్థ నిచ్చట స్థాపించుటలో ముఖ్యోద్దేశం ఎంతో పొదుపుగా ఒక సాంఘిక చిత్రం తీయడమన్నారు

కథానిక

ఆదర్శవివాహం

ఉదయం పదకొండు గంటలయింది అప్పుడే వీధినుండి వచ్చిన రంగారావు సరాసరి లోనికి వచ్చాడు

"త్వరగా నీళ్ళుతోడి భోజనం పెట్టండి, నేను అర్జంటుగా విజయవాడ వెళ్ళాలి" రంగారావు గంభీరంగా అన్నాడు

నౌకరు కుర్రాడు సుబ్బుడు నీళ్ళు తోడాడు భోజనంపెట్టడానికి అన్నపూర్ణ ఈ అర్జంటు ప్రయాణానికి హేతువేమిటో వూహించలేకపోయింది లోపలకువచ్చి బట్టలు, బెడ్డింగు సిద్ధం చేయించింది

అన్నపూర్ణకు మొదటినుండీ భర్తను అనుసరించటం తప్ప ఎదురు ప్రశ్నలు వేసేఅలవాటు పెద్దగాలేదు అన్నివేళలా అందరిఎడలా బహు వినయవిధేయతలను ప్రకటించేది అలా అని అన్నపూర్ణ అమాయకురాలు మాత్రం కాదు తనకుగాని, తన కుటుంబానికి గాని ఎప్పుడు ఏదికావాలంటే, అది భర్తకడిగి తెప్పించేది ఇంటిపనులు చక్కబెట్టుకోవడంలో ఆమె అందచేసినపెయ్యి అదామెకు ఉద్గుబాలతోనే నేర్చిన విద్య

పైపెచ్చు మంచి లౌకికురాలు చక్కని సమయస్ఫూర్తి ఇరుగు - పొరుగు బంధువులు పాలేర్లు పని మనుషులు-ఎవరి మనస్సులూ బాధకలిగించను మంచిమాటలతో పనులు చేయించుకోవడం, కష్టానికితగిన ప్రతిఫలం ముట్టచెప్పటం - ఆమెకు నిత్య కృత్యం ఇందువల్లనే ఆమెను "అన్నమ్మగారంటూ" గౌరవించేవారు పేద-సాద న్యాయము ధర్మము - ముఖ్యంగా నీతిని సదా రక్షించుకోవడం ఆమెలోని ప్రత్యేకతలు

అందుచేత భర్త రంగారావు సహితం ఆమె ఎడల మిక్కిలి గౌరవభావం చూపేవాడు అయిన ఎట్టికీ వారిద్దరి మధ్యా అనేక విషయాలలో అభిప్రాయభేదాలు లేకపోలేదు కొన్ని సందర్భాలలో వారిద్దరిమధ్యా అసంతృప్తి దోబూచులాడింది కూడా

అన్నపూర్ణ కాపురానికి వచ్చిన చాలా సంవత్సరాలకుగాని సంతానం కలగలేదు అందులో ఒకే ఒక మగబిడ్డడు ఈ పుత్రోదయంతో, వారి కుటుంబంలోనే ఓ వెలుగు పొడచూపింది మధ్యతరగతినుండి ధనికవర్గంలోకి ఆ పైన భూస్వామివర్గానికి చేరుకున్నాడు -

ఇదంతా మా బాబు పుట్టుకతో వచ్చిన మహాభాగ్యమని రంగారావు పదేపదే చెబుతూంటాడు "పూర్వజన్మ - పెంకుటిల్లుగానూ, పెంకుటిలు - డాబాగానూ ఎలామారింది?" తరచు ఇతరులను ప్రశ్నించేవాడు

"మా బాబుకు పెద్దదుపులు చెప్పించాలి" రంగారావు తోడ్కా దాదాపు పరిపూర్ణమైన్లే రమేష్‌బాబు ఇప్పుడు యం ఏ పరీక్ష వ్రాయబోతున్నాడు

బాబు చదువుతోపాటు రంగారావు సౌభాగ్యంకూడా పెరిగిపోయింది కుటుంబంలో సంస్కారం, సాంఘికత వృద్ధిచెందాయి. ఒక్కమాటలో చెప్పాలంటే సుఖ - శాంతులు పారింటి కాపురం పెట్టినట్లూ అనిపిస్తుంది సీమెంటు రోడ్డువైపు మైలుబండివలె సంసారం దొర్లిపోతున్నది

భోజనం ముగించుకున్న రంగారావు ఛత్రాయాసం తీర్చుకు నేందుకుగాను ఓ పడకకుర్చీలో వరుండాల్చాడు అన్నపూర్ణ వర్తుకు గుండీలు పెడుతూ భర్తను శుశ్రూషించింది. చక్కపాడితోపాటు అగ్గిపెట్టె, సిగరెట్లుపెట్టె తెచ్చియిచ్చాడు నౌకరు కుర్రాడు

సిగరెట్ వెలిగించిన రంగారావు పొగను వాసికా రంధ్రాలగుండా వదులుతూ, "ఆ టేబులుమీద కవరు యిలా యివ్వు" ఆ మాటలలో ఒకవిధమైన గర్వం లేకపోలేదు

అన్నపూర్ణ కవరు తెచ్చి చేతికిచ్చింది "ఈ అర్జంటు ప్రయాణానికి కారణం తెలుసుకోవచ్చా?" ఏదో తెలియని భయం వ్యక్తమయింది.

"తినబోతూ రుచిఅడుగుతున్నావా అన్నపూర్ణా, రమేష్‌బాబు అదృష్టవంతుడు! గొప్ప సంబంధం! అందులో- ఈ అర్జంటు ప్రయాణం" రంగారావు పదవంపై ఆనంద రేఖలు చిద్విలాసం చేస్తున్నాయి

"అన్నపూర్ణ! నేను చుట్టాలతో కలిసి రేపుదయం పెకండు బస్సులో వస్తాను వారు అమలాపురం నుండి సాయంత్రమునకు విజయవాడ చేరుకుంటారు"

"అన్నీ సక్రమంగా జరిగితే - ఈ డాబా మేడగా రూపొందాలి! చూడు! ఏ మర్యాదకూ లోటురాకూడదు" రంగారావు చెయ్యి అప్రయత్నంగానే మీసంమీదకు వెళ్ళింది

"ఇదిగో! ఈ హాలు, బైట పరిశుభ్రంగా తుడిపించు ఆ టేబులు పైన ఆ చిత్రాలేమిటి? ఆ రేడియో చూడు! ఎలా దుమ్ముపట్టుకుందో! ఆ నిలువుటద్దాలు - ఈ ఫోటోలు ఫ్రాస్టెడ్‌తో తుడిపించు అన్నట్లు మరచాను మన బాబు ఎక్స్‌లార్జిమెంటు ఈ మధ్య హైదరాబాద్ నుండి పంపింది ఆ పెద్ద

రచన

శ్రీ ఎ. బోధాయన

పెట్టెలో వుంది పొరుకు పంపించి కెంటుసే గోల్డుఫ్రేము వేయించు బైట కరండా దరవాజాపైన చక్కగా అలంకరించు"

నౌకరు కుర్రాడు పెడ్డింగు తీసుకున్నాడు కండ్లతోడు, కండువా, గొడుగు చేతికిచ్చింది అన్నపూర్ణ

"వస్తా" అన్న మాటలకు అన్నపూర్ణ "శుభం" పలికింది కాని ఆమె హృదయంలో ఏవో ఆలోచనలు గిర్రున తిరిగాయి మనస్సు ఏదో తెలియని బాధకుగురైంది ఎక్కడిదీ సంబంధం? ఏమిటీ సంతోషం? నాబాబు అదృష్టవంతుడా? ఇల్లు బంగారం కాబోతున్నదా? ఈ ప్రశ్నలు తన లోతాకే పరోక్షసారి వేసుకుంటుంది

అయినా ఆమె ఆనందం పొదలే, పోయింది మొత్తంమీద దిగులుతోనే లోపలికెళ్ళింది భోజనం రుచించలేదు ఓ అరగంట తరువాత తీర్థాదునుకుంది కాని ద్రవ్యట్టలేదు ఆమె హృదయంలో ఏదో కలవరం, అవ్యక్తమైన ఆందోళన అంతులేని సందేహాలు అక్షప్రశ్నలు

అన్నపూర్ణ మెల్లగా బైట వరండాలోకి వచ్చింది ఓ కుర్చీలో కూలబడి పని మనుషులను పిలిచింది. భర్త పురమాయించిన అన్ని పనులు చక్కబెట్టేందుకు పూనుకుంది

"పండగాలాడు, శుభకార్యమూ లేదు మరి ఈ హడావిడేమిటి?" ఒకరి చెవులు మరొకరు కొరుక్కున్నారు పని మనుషులు

అన్నపూర్ణకు ఏదో విచిత్రం గుర్తు వచ్చినట్లయింది చప్పున కుర్చీలోనుంచి లేచి లోపలికి వెళ్ళింది, పెద్దపెట్టెతీసింది

మమ్మూర్తులా తన బాబు ప్రత్యక్షమైనట్లు భావించింది అందమైనవస్త్రాలు, విశాలమైన నేత్రాలు, నిర్మలమైన ఛాయ, ఫాలభాగంమీదకు జారిన శింగరాల ముంగురులు ఎక్స్‌లార్జ్‌మెంటుకు మెరుగులు దిద్దాయి.

ఈ ఎక్స్‌లార్జ్‌మెంటు తన విద్యోపార్జనేపిన సంతోష సమయంలో తీయించిన ఛాయాచిత్రం ఒకటి తన ఇంటికి, మరొకటి మేనమామగారింటికి పంపించాడు నిర్లక్ష్యం తల్లప్రేమ వేయించకుండా పెట్టెలో వుంచారు ఇప్పుడు గోల్డుఫ్రేమ్‌లో వరండాగోడకు అలంకృతమైంది

అన్నపూర్ణ తన బాబు ఫోటోను తదేకదృష్టితో పరిశీలించింది "మీనాన్న మనస్సేనా - లేక నీ మనస్సుకూడా మారిందా?" అన్నపూర్ణ పెదాలు అప్రయత్నంగా కదిలాయి.

ఆ మికన్నులలో నీరు క్రమ్ముతున్నది పొంగిన జలధారలు చెక్కిళ్ళను తడిపాయి

"ఏమిటమ్మగారూ" పనిమనిషి వచ్చి ఆదుర్దాగా అడిగింది

"ఏమీలేదు" అన్నపూర్ణకు మాట పెగల్లేదు, కరంగద్దమైంది. తిరిగి కుర్చీలో కూలబడింది

"వాళ్ళవచ్చేవరకు ఎలాగో ఫలహారాలవేళ దాటిపోతుంది ఇక పోతే మధ్యాహ్నం నిద్రలేచిన పిమ్మటనేగా ఫలహారాలంటూ" కాలవసిన వస్తువులన్నీ జాబితావ్రాయించి తెప్పించింది ఉదయం భోజనాలు ఎలావుండాలో, ఏయేపదార్థాలు చేయాలో అన్నీవంటవనిషికి పురమాయించింది "ఏమర్యాదకు లోటురాకూడదు" భర్తమాటలు తిరిగి తన కర్ణపుటాలలో ధ్వనించాయి

హాలులో సోఫాలు, కుర్చీలు నీటుగా పెట్టించింది బూజుఎట్టిన ఎలక్ట్రికల్ బల్బులను శుభ్రంగా తుడిపించింది "ఓరేయ్ ఇంటిముందు ఆగుంటచూడు అని శాస్త ఇసకపోసి శుభ్రంచేయి"

అన్నపూర్ణ స్వయంగా దగ్గరవుండి భర్త పురమాయించిన పనులన్నీ పూర్తి చేయించింది ఏ వస్తువులు ఎక్కడ వుండాలో అన్నీ చక్కదిద్దింది.

"మీరంతా ఉదయం పెందలకడనే రావాలి రేపుదయం మనింటికి చుట్టాలొస్తారు" అంటూ అన్నపూర్ణ పని మనుషులను హెచ్చరించింది.

(సశేషం)

భద్రాద్రిరామ కళ్యాణ వార్తాచిత్రం

కళ్యాణరావ్ అండ్ కంపెనీవారు భద్రాద్రిరామ కళ్యాణ మహోత్సవాన్ని వార్తాచిత్రంగా తీశారు విజయవాడ విజయా టాకీస్‌లో 24 వ తేదీన పత్రికా ప్రతినిధులముందు ఈచిత్రాన్ని ప్రదర్శించారు

శ్రీ యస్ దుర్గారావు దర్శకత్వాన తీసిన ఈ వార్తాచిత్రానికి వ్యాఖ్యానం శ్రీ ఇంటూరి, సంగీతం రాజేశ్వరరావు సమకూర్చారు

భద్రాద్రి రామాలయం, శ్రీరామనవమికి అక్కడికిచేరే భక్తులు, సీతారాము కళ్యాణం, గవర్నర్ పదవీ ప్రభృతుల పర్యటన ఈ చిత్రంలో చూపించబడినవి.

అయిదు ధాన్యపు గింజల ఆత్మకథ

(శివపేటికి శాలం తరువాయి)

క్రింద నన్ను తుపాకితో కాల్చి చంపేవాడు" అని అంటూ ఆమె చిరునవ్వు నవ్వింది ఎంతఅందంగావున్నది ఆ నవ్వు! బర్ట్! మీమునిన్న బలవంతంగా పంపించి నప్పుడే నీవు వెళ్ళడం! తెలిసిందా?" అని అన్నది మళ్ళా!

నేను, సుశీల, డాక్టరుబసు-ముగ్గురు కలిసి ఒకే పర్యాయం భోజనం చేసేవాళ్ళము. ఆ భోజనం చాలా సాదాగా ఉండేది! ఉడకబెట్టిన అన్నం, చేపలు, పప్పు ఉండేది! మొదట్లో నాకీఅన్నం రుచించలేదు. కాని నెమ్మదిమీద అలవాటు చేసుకొన్నాను ఆ భోజనం ఆ తరువాత నాకెంతో రుచిగావున్నది ఎలంతా సుశీల తీరికలేని పనులలో మునుగుతూ వుండేది భోజనం చేసేవాడు మాత్రమే ఆమెతో నాలుగు మాటలు మాట్లాడటానికి అవకాశం అంటూ ఏర్పడేది అందుకని నేను నిత్యం ఎప్పుడు భోజనానికి వెళ్ళవలసుతుంది అని ఎదురుచూసేవాణ్ణి!

ఒకరోజు ఆమెభోజనానికిరాలేదు, నాకు ఆకలిగా లేదన్నది నేనూ, డాక్టర్ బసు కూర్చొని మాగించుకున్నాము ఆ రెండవరోజు కూడా ఆమె రాలేదు 'నేనివ్వాళ వుపవాసంవుంటున్నాను భోజనంచేయను' అని చెప్పింది ఆ తరువాత రెండు, మూడు రోజులకు డాక్టరు బసుకూడా నాతోపాటు కూర్చొని భోజనం చేయడం మానివేశాడు నా వంతు భోజనం పళ్లెంలోపెట్టి నా గదికి పంపించడం ప్రారంభించాడు నాపట్ల వీళ్ళు ఎందుకిలావ్యవహరిస్తున్నారో నాకర్థం కాలేదు సుశీల లేకుండా నాకు భోజనం రుచించడంలేదు ఎలాగో రెండుమూడు ముద్దలు తినేస్తున్నాను

ఒకరోజున సుశీల పళ్లెం తీసుకుని స్వయంగా వచ్చింది ఆ పళ్లెంలో అన్నం కొంచెమే వున్నది కూరలేమీ లేవు కొంచెం ఉప్పుమాత్రం వున్నది

"క్షమించు బర్ట్! నేనివ్వాళ ఎక్కువ అన్నం తిన్నాను నీకు కొంచెమే మిగిలింది" అన్నది వచ్చీ రాకుండానే!

"నీవుతిన్నా, నేనుతిన్నా ఒకటేగా! కొద్దిరోజులనుంచి నీవు లేకపోవడం వలన నాకవళ అన్నం సహించడం లేదు నాతో కూర్చొని అన్నంతినడం ఎందుకు మానివేశావు? నేను పరాయివాడనేనా? నా మతం, నా జాతి వేరనా? నాతో కూర్చొని తింటే అంటుదోషం ఏమైన తగులుతుందా?" అని అడిగాను

'అబ్బే! అదేమీకాదు బర్ట్!' అని అటువైపు తిరిగి అన్నది సుశీల!

'దీనికి కారణం నేను చెప్పలేను!" అని ఆమె ఐటుటికి వెళ్ళిపోయింది

ఆ రోజున నేను అన్నం తినకపోయాను ఎళ్ళింగులో ఎల పెట్టాలనే వుద్దేశ్యంతో వంట ఇంట్లోవెళ్ళిచూస్తే పొయ్యిమీద ఒక గిన్నెవుండ వున్నది లోపలనుంచి మూతకు కిందపడేంతటి నెగడెక్కి వస్తున్నది సుశీల అక్కడ లేదు పొయ్యిమీద వున్న కుండ దించకపోతే దానిలోని ఆహారం మాడిపోతుందేమో నని కిందికి దించాను నా ఆశ్చర్యానికి మేరలేకపోయింది నాకు అతిథ్యం యిస్తున్న యజమానులపట్ల ఒక్కసారిగా ఒక్కక్షణంపాటు నాకు సందేహం కలిగింది. వాళ్ళు మంచి ఆహారం తింటూ నాకు గట్టి అన్నం, ఇంత వుప్పు పంపిస్తారా? ఈ కుండలో ఏమున్నదో నని నేను మూత తీసి చూశాను కుండలో ఆకులు, అలములు, గడ్డి ఇలాంటివే ఏవో వుడుకుతున్నాయి ఇంతలోనే సుశీల అక్కడికి వచ్చింది నన్నుచూసి ఆమె సిగ్గుపడింది కాళ్లు కిందికి దించుకున్నది

'ఇంకా ఆకలి వేస్తున్నదా ఏమిటి బర్ట్?' అని నవ్వుతూ అడిగింది

'సుశీలా! ఏమిటది? మీరేమో తిండిమానేసి నాకోసం మీరు క్రమపడడం ఏమి బాగున్నది?'

'నేనుతిన్నా, నీవుతిన్నా ఒకటేగా బర్ట్!' అని నా మాటు నాకు అప్పగించింది

ఆమె రోజురోజుకూ ఎందుకలా కుమ్మించిపోతున్నదో నాకర్థం అర్థమైంది డాక్టర్ బసు బలహీనంవల్ల మంచంమీదినుంచి లేవడమే కష్టమైపోయింది విప్లవకారుల దళంలోని వారుకూడా నీరసంగా వుండడానికి కారణం తెలిసింది మూడురోజుల క్రితమే సుశీల పేరుతో పెంచుతో

కథానిక

ఆదర్శవివాహం

(గత సంచిక తరువాయి)

అన్నపూర్ణకు ఆరాత్రి ఎంత ప్రయత్నించినా నిద్రపట్టిందికాదు. తెల్లవార్లు ఒకే ఒక ఆలోచన..... వారాదను దృష్టపరుతురాలా? దాని అందచందాలు అడవిరాచిన వెన్నెలకాబోతున్నవా? – ఈప్రశ్నలు తనను బాధించాయి.

శారద ఎవరో పరాయికిల్లకాదు. స్వయంగా తనతమ్ముని కూతురుఅందాలరాశి, మనమ్మాయిలా అపరసరస్వతి దేవిలాగుంటుంది. క్రిందటిసంవత్సరం గృహప్రవేశానికి వచ్చి వెళ్ళినప్పుడు వారిద్దరూ ఒకచోట నిలబడితే ఎంత అందంగా వుం, చుట్టాలంతా "రతీ – మన్మథు లన్నారే! ఎంత చక్కని జత!.. ఎంత చక్కని తమ్ముడూ – జోడు!... నిజంగా చిలకా గోరువంకలు!.... చిరకాలం వాళ్ళ కిలకిలా రావాలం తే చెవులకు విందే అదృష్టం లేదా? రాత్రంతా అన్నపూర్ణ నయనాలలో శారదా – రమేష్‌ల లీలగా కనిపించారు.

శారద తలిదండ్రులు మిక్కిలి పేదవారు పొలంలో కష్టపడి ప్రతిదినము రెక్కలు విరచుకొంటేనేగాని పొట్ట గడవని ఆర్థిక పరిస్థితి. అందుచేత శారదను స్కూలు ఫైనలుతరకు ఎలాగో కష్టపడి చదివించారు. ఆపైన చదివించే శక్తిలేక మాన్పించారు. అయితే శారద ఇంటివద్ద ఊరికే కాలాన్ని వృధా చేయలేదు. ఆమెకు మొదటినుండి తెలుగు సాహిత్యంఎడల అమితమైన ఆసక్తి అందుచేత తదేక దీక్షతో అధిరోహణ చేసింది. ఏకాగ్రతఫలితంగా భారత – భాగవతాలు, కావ్యాలు మొదలైన ఉన్నత సాహిత్య గ్రంథాలన్నీ ఆమెకు కరతలామలకమైనాయి. ఆమె హృదయవిపంచి నుండి సధురమైన కవితాగానం ప్రారంభమైంది. ఇష్టదేవత ఆమె చక్కని గేయాలు, మధురమైన పద్యాలు, ప్రబోధాత్మకమైన కథలు, సాహిత్యపరమైన వ్యాసాలు ఆమె కలంనుండి అనంతంగా ప్రవహించుతున్నాయి.

ముఖ్యంగా ఆమె అభ్యుదయకవిత్వమున్నా, కవులన్నా మిక్కిలి గౌరవభావం చూపేది. యువకులు మరియు కొందుకూరి, సుబ్బారావు గురజాడ ఆమెకు పూజనీయులు. శ్రీ పిరిత్వ మంగంలో నూతన కవితారీతులు ప్రవేశపెట్టి, విప్లవ కళాభావాన్ని పూరించిన శ్రీశ్రీ ఆమెకు ఆదర్శపాఠములు.

సంఘంలో పాతుకునిపోయిన తిష్టలను బైటపెట్టడం, అందలి చెడును నిశితంగా విమర్శించటం, సంఘంలో కావలసిన మార్పులను సూచించటం, అందుకుగాను క్రియాత్మకమైన ప్రబోధం – ఆమె కవితలోని ముఖ్యమైనలక్ష్యం. అందుచేతనే ఆమె ఇటీవల వ్రాసిన నీతిశతకం మిక్కిలి జనాదరణ పొందాయి.

తెల్లవారింది. అన్నపూర్ణ చెప్పినట్లుగానే ఆదివారము కొత్తగా పెందలాడే వచ్చారు. ఎవరి పనులలోవారు నిమగ్నులైనారు వంట ఇంట్లో అన్నపూర్ణ ఉదయం భోజన యేర్పాటుకు కావలసిన పదార్థాలు స్వయంగా దగ్గరుండి చేయిస్తూవుంది. పులిహోర, చక్కెర పొంగలి రకరకాలయిన పిండివంటలు, స్వీట్సు-హాట్సు – అన్నీ సిద్ధమైనాయి. అన్ని పదార్థాలు భద్రంగా దాచుకోవాలనిపించింది. ఒక్కసారి లోపలకు వచ్చి ఎక్కడి వస్తువులక్కడ చక్కగా వున్నదీ లేనిదీ పరిశీలించింది. టేబులు మీద పెలిగించిన అగరుబత్తుల చక్కని సుగంధాన్ని గుప్పిస్తున్నాయి.

బైట గంగాతీరంలో నీళ్ళు సిద్ధం చేయించింది. ఇస్త్రీచేసినటుర్కీటువల్లు పైన వుంచింది. "బాతెలివి మండిపోను ఒరేయ్ సుబ్బడూ! మంచి పిస్మాకాయలు ఓ డజను పట్టుకురా. ఒసేయ్ లచ్చీ! ఆ కుంటిదానికి ఓముద్ద పెట్టు"

ప్రొద్దెక్కిన కొలది అన్నపూర్ణకు ఆదుర్దా ఎక్కువైంది. "మర్యాదలకు ఏలాటు వుండకూడద"న్న రంగారావు మాటలు ఆమెను ప్రతిక్షణం హెచ్చరించుతున్నాయి.

ఇంతలోనే ఓ టాక్సీ వచ్చి తమ ఇంటిముందు ఆగింది. అందులో నుంచి ఒక భర్తతోపాటు అరడజనుమంది దిగారు వీరిలో తమ ప్లీడరుగారుండటం ఆమె గ్రహించింది. అందరు కాళ్లు కడుగుకొని సోఫాలపైన, కుర్చీలలో కూచున్నారు.

లోపలకు వచ్చిన రంగారావు త్వరగా ఫలహారాలు పట్టించండి అంటూ అన్నపూర్ణతో చెప్పాడు.

"అలేమిట డీ! పొండు బస్సులో వస్తామని చెప్పావుగా అందుకని .. అయినా కొరతేముంది. ఓ పదినిమిషాలలో ఉప్మా అయిపోతుంది మిగతా పదార్థాలన్నీ ఉదయమే తయారుచేశాము. చూడండి! మన ప్లీడరుగారు కూడ వచ్చినట్లున్నారే!"

"అవును, అసలు అయినే గా – ఈ సంబంధం మాట్లాడింది! బస్సులో వత్తిడిగా వుంటుందనిసరాసరి టాక్సీలో వచ్చాము."

"చూశారా! బాబు ఫొటో ఎంత అందంగావుందో!" అనేమిటండీ, మనం హైదరాబాద్‌లో అబ్బాయినే చూశాముగా!" పెండ్లికూతురు తండ్రి గారితో సహా చుట్టాలంతా యేకకంఠంతో అన్నారు. "అవునవును మరచా"నంటూ ప్లీడరుగారు ఏదో చెప్పబోతున్న సమయంలో రంగారావు లోపలినుండి బైటకు వచ్చాడు. "అవును, మాబాబు బి ఏ పూర్తిచేసి నప్పుడుతీయించుకున్న ఫొటో"అంటూ ప్లీడరుగారికి వంత పలికాడు.

ఫలహారాలు, భోజనాలు అయిపోయినాయి. చుట్టాలంతా పడుకున్నారు ప్లీడరుగారు, రంగారావు ప్రక్కగదిలోకి వెళ్లారు. కొద్ది నిమిషాలు గడిచాక– "అన్నపూర్ణా" అంటూ రంగారావు పిలిచాడు

"చూడమ్మా! గొప్ప సంబంధం! మాటల సందర్భంగా వివాహాల ప్రస్తావన వచ్చింది. మీరంతా నాకు ఎలా పరిచితులో, వారూ అలాగే పరిచితులు. మా అమ్మాయికి మంచి సంబంధం చూడండి ప్లీడరుగారు అన్నారు. సరే, మా విషయం, అబ్బాయి విషయం, ఆ సాంతం మనవి వేళాయి వారితో సంతోషించారు. ఆ అమ్మాయి కూడా అందంగా వుంటుంది ఈ సంవత్సరమే బి ఏ. పూర్తి చేసింది కట్టుణరాసి. ఇక కట్నం విషయంలో యాభైవేలవరకు యివ్వటానికి సిద్ధంగా వున్నారు పోతే లాంఛనాలు కూడా మనంగానే వుంటాయి. ఈమధ్య కోర్టుపనిమీద హైదరాబాద్ వెళ్ళినప్పుడు అబ్బాయినికూడా చూడటం జరిగింది. మన ఇల్లు-వాకిలి ఒకసారి చూస్తే మంచిదని

రచన:

శ్రీ ఎ. బోధాయన

యిలా వచ్చాము. ఇక మీ అభీష్టం తెలుసుకుందామని ఆదుర్దాపడుతున్నాను." ప్లీడరుగారు తన మాటల చాతుర్యాన్ని ప్రదర్శించారు.

"మాకు అన్నివిధాలా నచ్చింది. మీరుమాత్రం యాభైవేలకు తగ్గకుండా చూడండి. అన్నీ అమరుతాయి అనిపిస్తే కార్యక్రమం అక్కడికి వెళ్దాము. ఈ నెలలో అబ్బాయి పరీక్షలుకూడా అయిపోతాయి" రంగారావు తమ బుద్ధియుల అభిప్రాయం ఒకటే నన్నట్లుగా మాట్లాడారు.

"మరి శారద విషయం ఏమిటి!" అన్నపూర్ణ ప్రశ్నలో కాఠిన్యం లేకపోలేదు.

"శారదాలేదు, గీరదాలేదు. బుద్ధా ఫీల్లు ఒక్క సమయానికి పనికూడా ఇవ్వటం చేతకాదు. బి ఘోరత్వగుంటాబా? అది కేవలం విషయం! వాళ్ళొచ్చి పదిరోజులుంటారు. నీకెళ్ళి ఓ సంవత్సరం వుండు! అంతే. కాబట్టి బుద్ధి కట్నంలేని వివాహం కాకు సుతరామూ యిష్టంలేదు."

అన్నపూర్ణకు వళ్ళుకుండిపోయింది. ప్లీడరుగారి ఎదుట వాదించటం సంధికాదు పైగా ఇంటిలో బంధువులు.

"సరే కాకేముంది. అబ్బాయికి యిష్టంకావాలిగా?"

"అబ్బాయి విషయం నేను చూచుకుంటాను. అయినా ఇంతకరకూ నే చెప్పింది కాదనలేడు. ఈ విషయంలోనూ అంతే!"

"మీ కా మాత్రం నిశ్చాయముంటే చాలు. మిగతావన్నీ నేను చక్కబెడతాను" ప్లీడరుగారు చిరునవ్వునవ్వారు.

"ప్లీడరుగారూ, కొంచెం నిశ్రాంతి తీసుకోండి."

"సరే, మీరుకూడా ఓ అరగంట పడుకోండి. రాత్రి నిద్రపట్టినట్లులేదు"

"అవునండీ!" అంటూ రంగారావు లోపలకు వెళ్ళాడు. అన్నపూర్ణ అభిప్రాయం తనకు వ్యతిరేకంగా వుందనేది స్పష్టమైంది. "ఆశాడం చిన్న అబద్ధం ఆడటంద్వారా పదిమేలు అనుకుంటాడట కష్టే- ఈ అన్యాయం ఏమిటని మండిపడింది. ఈ సాడు అదృష్టంలోలేదీ యాభైవేలు దూకుతుంటే మోకాలు అడ్డం పెడుతున్నది ఇక బాధే మంటాడో!"

రంగారావు పడుకున్నాడేకాని, నిద్రపట్టలేదు. తన ఆలోచనకు ఎదురు తిరిగిన పరిస్థితిఏమాపంతీసుకుంటుందో! ఇదే తన మనస్సులో జరిగిన చర్చ.

అంతా నిద్రలుండి లేచాక బైట నీళ్ళు, సబ్బు వగైరాలన్నీ సిద్ధంచేయించిన అన్నపూర్ణ ఫలహారాలు పట్టించే యేర్పాటులో నిమగ్నురాలైంది.

రంగారావుతోసహా అందరూ ఫలహారాలు ముగించారు. హాల్లో యిష్టాగోష్ఠి ప్రారంభమైంది. ఇరువురు పక్షంగా ప్లీడరుగారు మాట్లాడుతున్నారు. అన్నపూర్ణకు – నాకర్లు వరండాలోవుండి అన్ని విషయాలు వింటున్నారు.

"మాకు అన్నివిధాలా ఈ సంబంధం నచ్చింది. యాభైవేలు కట్నరూపంలో యివ్వదలచాడు. మిగతా లాంఛనాలు విషయంలో ఏంతూ రానివ్వం. ఇక చిరంజీవికి పెట్టే వస్తువులవిషయంలో మేము ఫలానా వస్తువులు పెట్టాలని గాని, లేక యిన్ని కాసుల బంగారం పెట్టాలనిగాని చెప్పం. అదంతా మీ సంతో షాన్ని బట్టి వుంటుంది. అలాగే బట్టల విషయంకూడా." పెండ్లికూతురు తండ్రి క్లుప్తంగా, గంభీరంగా ముచ్చటించాడు.

"అవును లెండి ఎంతబంగారంపెడితే అంతబంగారం వారికి వుంటుందిగా!" ప్లీడరుగారు క్రుతికలిపారు.

"ఇక మిగిలింది ఒక్కటే! మీరు బాబును తీసుకుని మా ఇంటికి రావడం! చిరంజీవిని చూడటం! ఆపైన లగ్నపత్రికలు చేసుకోవటం" సిగరెట్ పీలిస్తూ అన్నాడు పెళ్లికూతురు తండ్రి

"తామువచ్చి పెళ్లి చేస్తాను అన్నివిషయాలు మాట్లాడుకుంటున్నామని, ఇకనీవు అమ్మాయిని చూడడమే తరువాయని-రేపే ఉత్తరం వ్రాస్తాను పరీక్షలు కాగానే ప్లీడరుగారితో సహా బయలుదేరుతాం. తిరుపతి ముందుగా బాబుకూడా వ్రాస్తాను"

రంగారావు అన్నమాటలకు సరే నంటే సరేఅనుకుంటున్నారు. "ఇక సెలవు. నమస్తే! నమస్తే!!"

అందరూ టాక్సీవద్దకు వెళ్లారు. రంగారావు వీడ్కోలుచెప్పి లోనికి వచ్చాడు.

"అన్ని సంప్రతింపులూ సక్రమంగానే జరిగాయి. ఇక పున్నదంతా అమ్మాయిదే తుకు చేతులలోనే వుంది"

రంగారావు మాటలు అన్నపూర్ణ విన్నదేగాని ప్రతిజవాబు చెప్పలేదు.

"ఈ సంబంధం నీకు యిష్టంలేదా?" కనిపించగానే ప్రశ్నించాడు రంగారావు

"అబ్బాయికి యిష్టమైతే నాకు యిష్టమేగాని ఒక్క విషయంచెప్పటం నా విధిగా భావించుతున్నాను. శారదను మన రమేష్ ఎంత గాఢంగా ప్రేమించుతున్నాడో మీకు తెలియదు మన గృహప్రవేశానికి వచ్చినప్పుడు- వాళ్ళిద్దరియొక్క సంభాషణలు, అన్యోన్యంగా కలిసిమెలిసి వుండటం, చదువు సంధ్యలను గురించి-ఇంకా అనేక విషయాలను గురించి చర్చించుకోవడం మీరు చూడలేదు. అలా చూచివుంటే.. విషయం తెలిసివు దే.... మీ రిలాంటి సాహసానికి ఎందుకు పూనుకుంటారు? మీకు శారదలేంది కేవలం దద్దమ్మా? అదే మీకు పరమానందమా? మనకున్న లక్షల ఆస్తి మనకు చాలదు? ఆ యాభైవేలు మనలను ఉద్ధరిస్తాయా? రేపటి నుండి మన బ్రతుకు తెరువు-ఆ కట్నంపైనే ఆధారపడివుందా? ఈ కట్నానికి కక్కుర్తిపడి బాబు అభీష్టానికి వ్యతిరేకంగా పడితే జరిగేదేమిటో ఆలోచించారా? ఇలాంటి విషయాలలో బాధేమీ అమాయకుడు కాడు. ముఖ్యమైన తన అభిప్రాయాలు మనసరించి, వ్యతిరేకమన్న విషయం మరచిపోకండి. వాళ్లు పేదకాండ్లయినంతమాత్రాన గౌరవ మర్యాదలు లేవని, ఆత్మాభిమానాలులేవని భావించకండి. శారద నిజంగా అపరశారదాదేవి! మన బాబుకు భగవంతుడు కురుస్తించిన భాగ్యదేవత! నా చిట్టితండ్రికి అన్నివిధాలా సరితూగగల బంగారుతల్లి!"

"లేనిపోని ఆశలకుపోయి వచ్చిన సంసారంలో బడబాగ్ని లేపకండి సౌభాగ్యసంపన్నమైన – ఈ శాంతి సౌధాన్ని దుఃఖసాగరంలో ముంచకండి మన ముద్దుబిడ్డ అభీష్టాన్ని తీర్చి ఈ ఇల్లును నిత్యకల్యాణం పచ్చని తోరణం చేయండి. ఇదే నిమ్మలను ప్రార్థించేది."

అన్నపూర్ణ పెదాలు వణికాయి. కంఠం గద్గదమైంది. ఆమెకనులలోకమల నుండి ప్రవహించే జలధారలతో పమిటె చెంగు తడిచిపోయింది. తన పడకగదికి వెళ్లి ఎక్కి-ఎక్కి ఏడ్వటం ప్రారంభించింది.

రంగారావు ఆపాదమస్తకం కంపించిపోయాడు. తన ఆశలు నిరాశలైనాయి. తను సేవించబోయిన అమృత కలశం విషమై కూచుంది.

"అన్నపూర్ణ ఎంతసుంచిదో అంత చెడ్డదికూడా. కొడుకుని అడ్డంపెట్టుకుని తన తమ్మునికి ఓ అండను కలిగించాలనే దురుద్దేశంతప్ప లేకుంటే ఎందుకు ఇలా అడ్డుకుకలుగుతుంది? చిన్నప్పుడు ఆడుకుంటూరు. పాడుకుంటూరు. అవన్నీ లెక్కలోకి రావాలంటే వస్తాయా? గతంలో జరిగినదేమిటో జరిగింది. కాని ఆశాజనకమైన వర్తమాన పరిస్థితిని పద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు ఎంత ఉజ్జ్వలంగా వుంటుంది? ఈ పిచ్చి మొఖానికేం తెలుసు?

రంగారావు విశలమైన తన మనస్సును చిక్కబట్టుకొన్నాడు. అన్నపూర్ణ పరిస్థితి నన్నంగా తేలిపోయింది. ఇక బాబువిషయం తేల్చుకుంటేభవిష్యత్తును గురించి ఆలోచించవచ్చు.

రంగారావు కలం, కాగితం తీసుకుని రమేష్‌కు ఇలా వ్రాయటం ప్రారంభించాడు.

"ప్రియాతి ప్రియమైన చిరంజీవి రమేష్‌బాబుకు. జీవునిదయవల్ల ఇచ్చటమే మంతా క్షేమంగానే వున్నాము. మావలెనే నీవుకూడా క్షేమంగావున్నావని ఆశించుతున్నాను. నీకిష్టమైన ముఖ్యమైన శుభవార్త తెలియజేయుటకు మిక్కిలి సంతోషపడుతున్నాను. మన ప్లీడరుగారి ద్వారా అమలాపురం నుండి గొప్ప సంబంధం వచ్చింది. అమ్మాయి చాలా అందంగా వుంటుందట. క్రిందటి సంవత్సరమే బి ఏ, పూర్తిచేసింది. రెండువందల ఎకరాల డెల్టావున్న ధనిక కుటుంబీకులు యాభై (మిగతా 6వ పేజీ 7వ కాలంలో)

సోవియట్ రష్యాలో నూతన సమాజ వ్యవస్థకు పునాది

ప్రజల సుఖ సంతోషాలకు ఆధారమైన సదుపాయాలు

సుఖ సంతోషాలకు పునాది ఉంటుందా? సుఖ సంతోషాలు అంటే మనం సామాన్యంగా, బరువు తీరిపోయి తేలికపడిన తరువాత అనుభవించేవి అనుకుంటాం. బరువు లేనిదానికి పునాది అనగా ఏమిటి?

22 కోట్లమంది ప్రజల సుఖజీవనం గురించి ఇప్పుడు చెప్పదల్చుకున్నాను. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కొత్త ప్రణాళికలో వివరించబడిన విధానం గురించి చెపుతాను. పోలికంత యిరవై యేళ్ళలో సోవియట్ సమాజం కమ్యూనిస్టు జీవన విధానానికి పన్నిహితమవుతుంది. అటువంటి సమాజ వ్యవస్థను నిర్మించడానికి, గట్టిపునాదుల వేయడం అవసరం.

కమ్యూనిజమ్‌లోని సారాంశం ప్రతి ఒక్కరికీ బోధపడుతుంది. ఎందుచేత నంటే, ఏ కొద్దిమందికోగాక ప్రతి ఒక్కరికీ దీని ప్రయోజనం వుంటుంది.

కమ్యూనిజమ్ అంటే, అందరూ సమానంగాఉండే సామాజిక వ్యవస్థ, నిద్ర, ఆహారాల మోస్తరుగానే, పరిశ్రమకూడా మనుష్యులు అందరికీ సమానంగా దైనందినజీవనం. శ్రమచేసే తప్పుడు మనుష్యులు తమ సామర్థ్యాన్నీ, తమ శక్తిని సమాజ శ్రేయస్సుకోసం వినియోగిస్తారు. ఇందుకు ప్రతిఫలంగా సమాజం వారికి వస్తురూపంలోనూ, సౌకర్యాల రూపంలోనూ, సంస్కృతి కార్యక్రమాల రూపంలోనూ, వారి అవసరాలను పూర్తిగా తీర్చి తృప్తిపరుస్తుంది. ఇక్కడ పొంతనస్తుల అగత్యం లేదు. ప్రజలకు నిత్యావసరమైన వస్తు సామాగ్రి ఉంటుందని చేరే చెప్పనక్కరలేదు.

కమ్యూనిస్టు సమాజానికి ప్రత్యేకంగా రాజ్యపరిపాలనాధికారం ఉండవలసిన అవసరంలేదు. ఈ సమాజం స్వయంగా పరిపాలనావసరాలు నిర్వర్తించుకుంటుంది. ఇటువంటి సమాజంలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా తమకు తగు అభిప్రాయాలు మనసరించి, సామాజిక కర్తవ్యాలు నిర్వర్తిస్తారు. మనుష్యుల అవసరాలన్నీ పూర్తిగా, తృప్తిగా తీరినప్పుడు డబ్బు తోటీ, దానికి సంబంధించిన ప్రతి అంశం తోటీ పనిఉండదు. స్వార్థం, లాభాశ, దురాశ, స్వప్రయోజనం, ధనాశాంత, కాపీరం మొదలైన అనేక దుష్టలక్షణాలన్నీ కమ్యూనిజములో జీవించేవారికి ఉండవు.

పుష్కలి సంపద

కమ్యూనిజమ్ అంటే వస్తు వినియోగంలోనూ, సౌకర్యాల వినియోగంలోనూ సమానత్వంఅనే భావం ఒకటి తరుచు వింటూ ఉంటాం. ఈ భావం సమగ్రమైనదికాదు. అందువల్ల సరి అయినది కాదు. అన్నిరకాలూ, అన్ని రూపాలలో సమానత్వం కాదు కమ్యూనిజమ్ అంటే ఉదాహరణకి సమాజంలో అందరికీ ఒక్కొక్కరికి రొట్టెకి ఒక్కొక్క బిస్కెట్టు చొప్పున లభించింది అనుకోండి. అది "సమానత్వం" తప్పకుండా అవుతుంది అది కమ్యూనిజమ్ మాత్రం ఎన్నటికీ అవదు. కమ్యూనిజమ్‌లో వస్తువినియోగంలో అందరికీ సమానత్వం ఉంటుంది; కాని అందరూ ఒకే మోస్తరు ఆహారం ఒకే ప్రమాణంలో తింటారనీ, ఒకే మోస్తరు, ఒకే సైజు దుస్తులు ధరిస్తారనీ, అందరూ ఒకే తీరులో జీవయాపన చేస్తారనీ దీని అర్థంకాదు. మార్క్సిస్ట్ సిద్ధాంతం బాగా తెలియనివారూ, యథార్థాన్నీ, సత్యాన్నీ కప్పిపెట్టి కప్రాగ్రాలు కల్పించాలని పనిగట్టుకుని ప్రయత్నించే వారు మాత్రమే కమ్యూనిజమ్‌కి ఇటువంటి అర్థాలూ, కాత్పర్యాలూ తీస్తారు.

యథార్థం ఏమిటంటే, వస్తు సంపద సౌకర్యాలు పుష్కలంగా ప్రజలకు అందచెయ్యడంద్వారా కమ్యూనిస్టు సమాజాన్ని సాధిస్తారు. సమాన త్వంలో సారం ఏమిటంటే, ప్రతి ఒక్కరికీ – వారి అవసరాలు, కృషి ప్రమాణానికీ వీటితో నిమిత్తంలేకుండా వారివారి వ్యక్తిగతఅవసరాలుపూర్తిగా, తృప్తిగా తీరాలి. ఎవరు ఏమాత్రం పరిశ్రమ చేస్తున్నారో, ఎవరు ఎంత తింటున్నారో, ఎవరు ఎన్ని సుఖసదుపాయాలు పొందుతున్నారో- ఇవన్నీ కొలిచితూచి లెక్కచూడ వలసిన అవసరం సమాజానికి ఉండదు. ఎందుచేతనంటే, ప్రజలందరూ తమ అంతరాత్మ సాక్షిగా, చిత్తశుద్ధితో కృషి చేస్తారు. సమాజం పుష్కలసంపత్తితో తులతూగుతుంది.

అంతటి పుష్కల సంపద సాధించడం సంభవమేనా? ఇదికట్టుకథకాదా?

"జనాభా ఎంత వేగంగా పెరిగిపోతున్నదో, ప్రజల అవసరాలు ఎంతగా అంతులేకుండా పెరిగిపోయి ప్రజలూ, సమీపభవిష్యత్కాలంలో కమ్యూనిజం నిర్మించుకునే ప్రత్యక్ష కర్తవ్యంలో పురోగమించారు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రణాళికలో ఈ అంశాన్ని నిక్షేపించేశారు. ఇది సాధ్యం కాకపోవటానికి తోడ్పడినది ఏమిటి?

1917 లో పరిపాలనాధికారం ప్రజల హస్తగతమైన రోజులలో మొదటి ప్రపంచ యుద్ధంమూలంగా రష్యా ఆర్థికస్థితి పూర్తిగా భగ్నమైపోయిన స్థితిలో ఉంది. 30 లక్షల టన్నులమాత్రమే ఉక్కుతయారయ్యేది. 88 లక్షల టన్నుల పెట్రోలు మొదలైన ఖనిజ తైలాలు తీశారు 300 కోట్ల గంటలకి మాత్రం విద్యుచ్ఛక్తి వినియోగానికివచ్చిన విద్యుచ్ఛక్తి కిలోవాట్లలో ఉత్పత్తి అయింది దేశమంతా అంతా కలిపితే లోహపు కార్మాగారాలలో అవసరమైన తరిమెన యంత్రాలు చిన్న చిన్నవి 2000 మాత్రం తయారైనాయి. 140 కోట్ల గజాలు మాత్రం వస్త్రం తయారయింది.

జనాభాలో దాదాపు ముప్పాతిరంతం విద్యాహీనులు. జనాభాలో ప్రతి నలుగురికీ ముగ్గురు చొప్పున ప్రాచీనకాలంలోమోస్తరుగా చిన్న చిన్న కుటీరాలలో వ్యవసాయం చేసేవారు. పుట్టిన ప్రతి వెయ్యిమంది పిల్లలకీ 278 మంది, ఏడాది వయస్సు నిండకముందే చనిపోయేవారు. ప్రజల ఆయుఃప్రమాణం కేవలం 35 సంవత్సరాలు మాత్రమే. కమ్యూనిజమ్ వ్యవస్థలో శ్రమపరిశ్రమా, హస్తకౌశలం, బుద్ధికుశలత సమన్వితమౌతాయి. కార్మికులలో చాలమంది ఇంజనీర్లు, వ్యవసాయశాస్త్రజ్ఞుల స్థాయిని అందుకుంటారు సోవియట్ దేశంలో ఈనాడు వివిధ విద్యాసంస్థలలో 5 కోట్ల 20 లక్షల మంది-అంటే ప్రతి నలుగురిలో ఒకరు చొప్పున శిక్షణ పొందుతున్నారు హయ్యర్ సెకండరీ స్కూళ్ళలోనూ, ప్రత్యేక సెకండరీ స్కూళ్లలోనూపట్టభద్రులౌతున్న వారిసంఖ్య, యూనివర్సిటీలలోనూ ఇటువంటి శిక్షణ పొందుతున్నవారి మొత్తం సంఖ్యకన్నా ఎక్కువ ఈనాడు స్వయంచాలిత యంత్రాగారాలలో పనిచేస్తున్న లక్షలాది కార్మికులు, అనేక అంశాలలో బుద్ధి వినియోగించి పనిచేసే తరగతివారికి సన్నిహితులౌతున్నారు.

విద్యుచ్ఛక్తి వ్యాప్తి స్వయంచాలిత యంత్ర విద్య

కమ్యూనిజమ్‌కి వస్తుపరమైన, సాంకేతికపరమైన పునాది చెయ్యటంలో సర్వ పరిశ్రమలనూ విద్యుచ్ఛక్తితో నడపటం ఇమిడివుంది. ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మొదట మొదట సహజఖనిజాలూ, జలధారాలూ ఆధారంగా ఉంటాయి. తత్ఫలితం అణుశక్తి ఆధారమౌతుంది. ఇప్పటికే సోవియట్ పరిశ్రమలకు, విప్లవానికి పూర్వంకన్నా 22 రెట్లు, యుద్ధానికి ముందుకన్న మూడు రెట్లు విద్యుచ్ఛక్తి లభ్యమౌతుంది 1970 సంవత్సరానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సాలుకి 9,00,000 — 10,00,000 కిలోవాట్ గంటల ప్రమాణాన్ని అందుకుంటుంది. రైల్వేరవాణా, పరిశ్రమలు, అనేక వ్యవసాయ ప్రాంతాలకు ఇప్పుడే చాలమటుకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతోంది. ఈ కార్యక్రమం త్వరలోనే పూర్తి అవుతుంది దేశం అంతటికీ ఒకే సరఫరా వ్యవస్థ ఏర్పాటవుతోంది కంట్రోల్ పాన్సెల్‌లో ఒక్క మీటనొక్కితే – సరికి లక్షలు, కోట్లూ, కిలోవాట్ల విద్యుచ్ఛక్తి మాస్కోనుంచి, స్వెర్ద్‌లోవస్క్, స్టాలిన్‌గ్రాడ్ తిలిసి మొదలైనదూరాలకు క్షణంలో ప్రసరిస్తుంది.

కమ్యూనిజమ్‌కి వస్తుపరమైన, సాంకేతికపరమైన పునాదిని నిర్మించడానికి కావలసిన మూడో అంగం స్వయంచాలితయంత్ర వ్యవస్థ. సోవియట్ పరిశ్రమలో సాంకేతిక విప్లవం వస్తోందనడంలో అతిశయోక్తి లేదు. ఆటోమేటిక్‌లేత్స్ అంటే మనిషి నడపనక్కర లేకుండా, స్వయంగా నడిచే తరిమెనయంత్రాలు వస్తున్నాయి. పాత యంత్రాలు మూలబడుతున్నాయి. స్వయంచాలిత యంత్రాల కార్మాగారాలు ఏర్పడుతున్నాయి. పరికరాలు తయారు చేయడం మొదలు, సరుకులు తయారు చేసి బంగీలు కట్టేంతవరకు, సకల పనులనూ మనిషి చెయ్యి చేసుకోవలసిన పనిలేకుండా, యంత్రాలేచేసే కర్మాగారాలు కొన్నిఉన్నాయి.

ఇలాంటి పరిస్థితులలో, ఇంక మనిషి వల్ల పనేముంది? అనే ప్రశ్న రావచ్చు. తప్పకుండా పనివుంది. మనిషి కొత్త కొత్త ఆటోమేటిక్ యంత్రాలు రూపొందించాలి. కండబలంతో చెయ్యవలసినపనులను యంత్రాలకు అప్పగించే ప్రక్రియలు రూపొందించాలి యంత్రాల పనులను అజమాయిషీ చెయ్యటం, పరమ్మతులు చెయ్యటం, కొత్తయంత్రాలు కనిపెట్టడం అవసరం. పరిశ్రమలో ఇలాటి పరివర్తన మూలంగా, బుద్ధి వికాసం క్రమక్రమ ప్రక్రియద్వారా పనిచెయ్యడం, మనిషికి ప్రకృతి సిద్ధమైన అవసరమౌతుంది.

ప్రకృతి శక్తులన్నిటిపైనా సంపూర్ణాధికారం అనేది కమ్యూనిజమ్‌లోని వస్తూత్పత్తి విధానంలో ఉండే సమాజ విశిష్ట లక్షణం అవుతుంది. నిర్ణీత ద్రవ్యగుణాలతో కృత్రిమంగా పదార్థ సముదాయాన్ని తయారు చెయ్యటంలో ముఖ్యంగా ఇది విశదమౌతుంది. సోవియట్ దేశంలో ఈనాడు కృత్రిమ పదార్థాల ఉత్పత్తి విస్తారంగా సాగుతోంది. లోహాలు, కర్ర, కలప, పట్టు, నూలు వస్త్రం మొదలైన వాటిస్థానే తేలికైన కృత్రిమవస్తువులు తయారవుతున్నాయి.

1970 సంవత్సరం అని చాలాసార్లు పేర్కొన్నాను. ఇంకేమీ కారణంలేక పోలేదు కమ్యూనిజమ్‌కి వస్తుపరమైన, సాంకేతికపరమైన పునాది ఏర్పడుతుంది. ఆ నాడు వస్తుసామగ్రి సంపదం విషయంలో కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆచరణలోకి పెట్టగలుగుతారు. సోవియటు కమ్యూనిస్టుపార్టీ ప్రణాళికలోత్తో వివరించినవి తేలిపం ఉన్నవి కావు. విజ్ఞాన విహితమయిన అంచనాలను బట్టి ముందు చూపుతో తయారు చేసినవి.

ఆచార్య అలెగ్జాండర్ బర్మన్

జతలదారా చర్మంతో కట్టిన పాదరక్షలు. 27 మొదలు 33 కిలోగ్రాముల పంచదార, 292 – 585 కిలోగ్రాములు పాలు, వెన్న మొదలైనవి, 73 – 95 కిలోగ్రాముల మాంసం ఇంకా ఇతర వస్తు సామగ్రి అవసరమౌతాయి. విశాలంగా నివాసార్హమైన భవనం, సమపాయమైన రవాణా సౌకర్యాలు, ఉత్తరశ్రేణి వైద్య సహాయం, మంచి పాఠశాలలు మొదలైనవి ఉన్నాయి. ఇవన్నీ ఎవరో కొద్దిమందికోసం మాత్రమే కాక, ప్రతి ఒక్కవ్యక్తికి లభ్యంకావాలి.

"అయితే రెండువందల మీటర్లు ఉన్నగుడ్డవుంటే, అక్కడికి అది మనిషి పుష్కలంగా ఉన్నట్టు లెక్కా?" అని ప్రశ్నించవచ్చు.

పసిపిల్లలతో సహా కేవలం అందరికీ ప్రతిఒక్కరికీ కావలసినది అని ముందే వివరించాను పైన చెప్పిన వివరాలు ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధగా పరిశీలించి తయారుచేసినవి, నిరాక్షేపణీయమైనవీను.

ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక సర్వరం విశదం చేసే సందర్భంలో సోవియట్ శాస్త్రజ్ఞులు ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించారు. మానవజాతి సేవకోసం లభ్యమౌతున్న శక్తి ఉత్పాదక ఆధారాలు అపేక్షణంగా ఉన్నాయని, నోబెల్ బహుమతి పొందిన సోవియట్ విజ్ఞాన పరిమత్సభ్యుడు నికోలాయ్ సెమ్యోనోవ్ చెప్పాడు. ప్రస్తుతం ఈ భూగోళంలో అంతటా, సమస్త తల ఒక్కటికి కిలోవాట్‌లో పదో వంతుచొప్పున విద్యుచ్ఛక్తి లభ్యమౌతోంది ఇది బొత్తిగా స్వల్పం, అందువల్ల మనిషికి పెన్ను విసుమునకు చేసేపాటు తప్పడం లేదు.

అయితే, ఈ 20వ శతాబ్దిలోనే తల ఒకటికి 125 కిలోవాట్లు – అంటే 1250 రెట్లు విద్యుచ్ఛక్తి చొప్పున, మొత్తం ఉత్పత్తి చెయ్యడానికి అవకాశం వుంది. ఇంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తే, జనాభా 20 రెట్లు కాదు, మరిన్ని 20 రెట్లు చొప్పున పెరిగినా పుష్కలంగా సరిపోతుంది. మానవజాతి అంతటికీ పుష్కలంగా సంపద లభిస్తుంది. భవన నిర్మాణానికి అవసరమైన సామగ్రి, వ్యవసాయసామగ్రిలో ముడిసరుకులు, ఆహార సామగ్రి మొదలైన వాటి విషయంలో కూడా ఇదే సమృద్ధిగా సాధించవచ్చు

చిత్ర సమీక్ష

విశ్వశాంతి పిక్చర్స్‌వారి

విప్లవస్త్రీ

చెప్పుడు మాటలకు చెవిటెత్తి భార్యకిలాన్ని కంకించిన ఒక జమీందార్ ఆమెను వదలివేయగా, వారి మనూ కొడుకే వారిని తిరిగి ఒకటిగా చేయడం 'విప్లవస్త్రీ'లోని ఇతివృత్తం.

మాయలు, మంత్రాలు లేవు గాని 'విప్లవస్త్రీ'లో కావలసినన్ని కత్తి యుద్ధాలు, ఘర్షణలు, గుర్రపుస్వారీలు మున్నగు హంగులన్నీ వున్నాయి "జీజస్" అనే తక్కువ చేసే పనులు చిటికి మరింత మెరుగుదిద్దాయి.

కొండవీడు జమీందార్ (ఎం.ఆర్. రాధ) ముద్దుకృష్ణ భూపతి తన ప్రియురాలు అముదాదేవి (తాంబరంలలిత) నిందలను నమ్మి భార్య సుగుణ (పండరీబాయి)ని కుమారెత్తనం వదలివేశాడు. ఆమెను కావాడుతూ "కొండవీటి సింహం"గా పేరుతో అముదాదేవికుమార్తెల నెదిరిస్తున్న రాజేశం జమీందారు భటులపల్ల వంపబడ్డాడు. చనిపోతూ రాజప్రాసాదపు తుట్టె నెదిర్చే బాధ్యతను రత్నం (పుష్పలత) పై వుంచాడు. అప్పటినుండి ఆమె విప్లవస్త్రీ అయింది. జమీందారుకు దివానుగా వున్న రాజవీర్ (ఆనందన్) రాజప్రాసాదంలో మారుగుపేరునిరూపంలో వున్న రత్నంను బంధించబోయి, జరుగుతున్న కుట్రలను తెలుసుకొని రత్నం ప్రేమపాశాలచే బంధించ బడ్డాడు. జమీందార్ అముదాదేవి మాటలనునమ్మి దివాన్‌ను తొలగించాడు. మునుగులో వున్న 'కొండవీటి సింహం'పై ప్రజలకు అభిమానం హెచ్చు. దీన్ని రూపుమాపాలని అదేరూపంలో దోపిడీలు చేయించి సఫలం కాదలచిన అముదాదేవి విఫలం చెందింది. తన అంతరంగికునితో సుగుణపై లేచి పోయిందన్న నేరం ఎలా మోపిందీ ఆమె తెలుపుతుండగా జమీందార్ విటంతో కథ పూర్తిగా మారింది. తన అనుచరులతో ఆమె జమీందారుచే బంధించింది జమీందారుకు అప్పుడు నిజస్థితి అయింది. తుదకు రత్నం, రాజవీర్‌ల సాహసం వల్ల ఆముదాదేవి కుట్రల్ని జయించారు. జమీందారు భార్యాభర్తలు కలిశారు. రత్నం, రాజవీర్‌ల వివాహంతో కథముగుస్తుంది.

స్టంట్ చిత్రాలలో కథ కొరకు స్టంట్ కాకుండా స్టంట్ కొరకే కథ తయారవుతుంటుంది. రత్నం, రాజవీర్‌లు పాడిన పాటలుపాడుతున్నవి సందర్భోచితంగా ప్రకృతిదృశ్యాలుకూడా వాటిలో మేళవించాయి.

కుర్రవాళ్ళుకూడా ట్రిక్ ఫోటోగ్రఫీలో కూడా తెలుగు వారికంటే అరవవారు కొంచెం ముందున్నారనే అనాల్సివుంది డబ్బింగ్ సూటికి నూరు పాళ్లు అసాధ్యం కనుక కొంత మార్జిన్ యిచ్చిమాస్తే ఫరవాలేదు.

నాయకీ నాయకులుగా పుష్పలత, ఆనందన్‌ల నటన బాగుంది.

దర్శకుడు : ఎం. వీ. అరుణుగం, మాటలు; పాటలు : సముద్రాల (జూనియర్, సీనియర్), సంగీతం : పాలుత్తి, నిర్మాత : యు. విశ్వేశ్వరరావు.

ఆత్మకథ

(6 వ కాలం తరువాయి)

యజమానులకు టెలిఫోన్ చేశాడు. ఏలాగైనా సరే సమ్మె జరగకుండా చూడమని యజమానులు ఆదేశించారు.

అప్పుడు మేనేజరు పంటను నష్టం చేయకపోతే మార్కెట్టులో ధరలు మరింత చౌక అయిపోతాయని, ధరలు తగ్గితే మీ కూలి రేటుకూడా తగ్గిపోగలదని చెప్పి ఆలోచించుకోమన్నాడు.

మనిషిని భాగ్యాన్ని ఇండియా తుంపిస్తే మనకువచ్చే నష్టమేమిటి? మార్కెట్టులో ధరలు పడిపోతాయనే భయమే ఎలా మోపిందీ ఆమె తెలుపుతుండగా జమీందార్ విటంతో కథ పూర్తిగా మారింది. తన అనుచరులతో ఆమె జమీందారుచే బంధించింది జమీందారుకు అప్పుడు నిజస్థితి అయింది. తుదకు రత్నం, రాజవీర్‌ల సాహసం వల్ల ఆముదాదేవి కుట్రల్ని జయించారు. జమీందారు భార్యాభర్తలు కలిశారు. రత్నం, రాజవీర్‌ల వివాహంతో కథముగుస్తుంది.

స్టంట్ చిత్రాలలో కథ కొరకు స్టంట్ కాకుండా స్టంట్ కొరకే కథ తయారవుతుంటుంది.

రత్నం, రాజవీర్‌లు పాడిన పాటలుపాడుతున్నవి సందర్భోచితంగా ప్రకృతిదృశ్యాలుకూడా వాటిలో మేళవించాయి.

కుర్రవాళ్ళుకూడా ట్రిక్ ఫోటోగ్రఫీలో కూడా తెలుగు వారికంటే అరవవారు కొంచెం ముందున్నారనే అనాల్సివుంది డబ్బింగ్ సూటికి నూరు పాళ్లు అసాధ్యం కనుక కొంత మార్జిన్ యిచ్చిమాస్తే ఫరవాలేదు.

నాయకీ నాయకులుగా పుష్పలత, ఆనందన్‌ల నటన బాగుంది.

దర్శకుడు : ఎం. వీ. అరుణుగం, మాటలు; పాటలు : సముద్రాల (జూనియర్, సీనియర్), సంగీతం : పాలుత్తి, నిర్మాత : యు. విశ్వేశ్వరరావు.

ఆత్మకథ

(6 వ కాలం తరువాయి)

యజమానులకు టెలిఫోన్ చేశాడు. ఏలాగైనా సరే సమ్మె జరగకుండా చూడమని యజమానులు ఆదేశించారు.

అప్పుడు మేనేజరు పంటను నష్టం చేయకపోతే మార్కెట్టులో ధరలు మరింత చౌక అయిపోతాయని, ధరలు తగ్గితే మీ కూలి రేటుకూడా తగ్గిపోగలదనిచ

అక్షరతూణీరం

కవిత్వం విత్తనం తెగులు ?

త్రాజా తెలుగు సరస్వతి బాపూ బులుపూ గురించి నేను రాసిన తొలి వ్యాసంలో, కవిత్వ భవిష్యత్తును గురించి ఒక సందేహం వెలిబుచ్చాను కవిత్వరూపేది క్షీణావస్థలో ఉన్నది అనేవాళ్ళం, ఆంధ్ర దేశంలోని గేయ కవిత్వానికి మాత్రమే అన్వయించేదేగాదు భారతీయ కవిత్వానికి కూడా కాదు విశాల ప్రపంచరంగంలో మొత్తంమీద, కవిత్వం విత్తనానికి తెగులు పట్టిందా అనే అనుమానం, భయం, అనేక విమర్శకులను ఆవహించాయి కావ్యాలు పరంపరగా వెలువడుతూనే ఉన్నాయి కవులు లోకంలో జనసంఖ్యకు ఏ లోటూలేదు సమృద్ధిలో కూడా క్షామమా ఏమిటి? ఇది పరస్పర వ్యాఘాతం కాదా?

సాహిత్యసంతానంలో కవిత్వరూపేది మిగత వాటన్నిటికి పెద్దన్న మనిషికి వాక్కు కావడంతో టీ కవి అయ్యాడు వ్యక్తికోసం గాని, సంఘానికోసం గాని, ఆ మాయక (అజ్ఞానం?) కైకవాక్కులోనే, తేనిది ఉన్నట్టుగా, ఉన్నది తేట్టుగా, కల నిజంగా, నిజం కలగా, ఊహించే విచిత్రమైన మనస్తత్వం ప్రజలంగావుంటుంది ఈ దక్షోశేషాన్ని దేవాయువ్వన వార్ధక్యాలలో అట్టేపిలుపుకొని, ప్రపంచాన్ని అస్తవ్యస్తంగా చూసి చిత్రించే స్వభావ పదను పెట్టుకొన్న వాడే కవి అయితే అనేకులకు మనుకు త్వరలోనే కంటి పొరలు కరిగిపోతాయి ఊహించే శక్తిన్న గిల్లుతుంది ప్రజలనుంచి ఐయుపడటానికి కోతులు ఉగ తెలియడ మంటూ కవులు ఉలిపిట్టెలు కాబట్టి, వర్ధిల్లు వర్ధిల్లు అన్నట్లు శైకవానికి దైవత్వానికి అభేదం పాటించి, ఎదిగి కూడా చంటి బిడ్డలై జీవించగోరుతారు

మానవ వ్యక్తులు తప్పనిసరిగా బాల్య కౌమార యవ్వన వార్ధక్యదశల పాలుగాకతప్పదు కాని మానవ జాతి రేపు యవ్వన ప్రాంగణాన అడుగు పెట్టివుంది విజ్ఞానశాస్త్రాన్ని కర్తృం చేసుకొన్నది విశ్వాసాలను ఒక్కొక్కదాన్ని పెక్కు పెట్టి వేస్తున్నది ధర్మములను ఒక్కొక్కదాన్ని పొరలు విప్పివేస్తున్నది మతం పట్టి మూఢాస్తున్నది పురాణ గ్రంథం పురుషుల భోజనమవుతున్నది రవీంద్రుడు కల్పించిన విధంగా వాణియొక్క కచ్చపీ వీణాదండాన్ని ఆధునిక మానవుడు క్రమోపకరణంగా మారి వేస్తున్నాడు ఒకవాటి దేవి, మరొకవాటి కామిని, ప్రకృతి నేటికి దాని అవుతున్నది ఇది శుభ పరిణామ మే కావచ్చు గాక, అయితే ఏమాయె? శాస్త్ర విషయాల ముందు కళా విషయాలు పోకరిల్లలేదూ? మతం మాధ్యమంతో బాటు కావ్యం నిరాదరణ పాలు కాలేదూ? అందుచేత ప్రవర్తమానయుగ ధోరణి, కావ్యధోరణికి పొరుకుపడరడంలేదు ఒకటి ముఖ్యంగా శాస్త్రీయ ఆలోచనకు అంకితంకాగా, రెండవది ముఖ్యంగా ఊహామయభావనకు అంకితమైంది ఒకటి నిష్ఠురమైన నీళ్ళన్ని దర్శించగోరగా, రెండవది సుందరమైన కల్పనను దర్శించగోరుతుంది ఒకదానికి మెదడు తేగపెగి, గుండె పలుచబడింది, రెండవ దానికి గుండె బాగాని స్తూంది, మెదడు నున్నగిల్చింది చూడగా, ఈ ఏకపక్ష విపర్యాసమేది రెంటికీదేటే హృదయపదార్థం లోపిస్తున్న ఆధునిక సాగరత రాక్షసానికి పూనుకొంటుందేమో, బుద్ధిబలం లోపిస్తున్న కళాప్రకర్ష ఆదిమ బర్బరత్వానికి పర్యాయపదమౌతుందేమో?

పులికి పుట్టలోడైంది భవిష్యత్తు ప్రాభవం ఇంకా అవుల జరుగుతున్న నేటి "స్వేచ్ఛా"యత ప్రపంచంలో, కళలకు అన్నిటికీ దురంతమైన ప్రమాణం పట్టిఉంది రాజకీయ, ఆర్థికరంగాలలో కనిపించే వ్యక్తి దృష్టే, కళారంగంలోకూడా కనిపిస్తూ ఉంది ఆర్థిక అరాజకానికి ప్రతిబింబమే కళల వల్లకాడు తన భవిష్యత్తులో తనకే సమ్మతం చెదిరి, ముందున్న మెపళ్ళ పంథుగగురించి భయోన్మాదాలతో ధన స్వాస్థ్యం విశ్వవిస్తూ ఆక్రోశిస్తూ ఉన్నట్టుగానే, కళాకారులు కూడా నిరాశను తమ మతం చేసుకొన్నారు కన్న విప్పి నిష్ఠురమైన బాహిర జీవితాన్ని చూసి చిత్రించకొల్లక, మాగన్నుపడి మానసిక అగాధాన్ని తవ్వితలకెత్తుతున్నారు వ్యక్తి అనుభవమేగాని, సామూహిక కానుభవం వారికి రుచించదు ఎవరి అనుభూతివారిది, ఎవరి భావజాలం వారిది, ఎవరి ప్రమాణం వారిది ఆధునిక కళావిషయాలలో, వస్తువు కంటె రీతిముఖ్యమైపోయింది ప్రయోజనంకంటె శిల్పంప్రశస్తమైంది ఉదాత్తతకంటె అందం మాన్యమై పోయింది అయినా ఇదేమి అందం? విశారమే అందంగా గణనకెక్కింది విచిత్రమే అందంగా రాణించింది

భవిష్యత్తు వ్యవస్థ ప్రమాదంనాటి ప్రమాదంలో పడుతున్న ఈ చారిత్రక యుగ సంధ్యాకాలంలో, భావశిల్పాల రూపాలవంటి మ్యూజియం, దాదా యిజం, సర్రియలిజంవంటి పేడదిబ్బ మీది పుట్టగొడుగులు పుట్టుకొస్తున్నాయి. కళలకూ ప్రజలకూ మధ్య గల భావబంధం పడలింది కళాకారుడి వ్యక్తి సంతృప్తే కళయొక్క ఉత్కృష్టతకు గీటురాయి అయింది ఈ దెబ్బ ముఖ్యంగా కవిత్వానికి తగిలింది అసలే అరి, కవి వ్యక్తిని ఆశ్రయించుకొని, దాని హృదయంలో మొత్తి వరాల బటువున పెరిగి మెదడులో అల్లుకొని సుతారపు పువ్వుతీగెకదా, దానికి వ్యక్తి వాదం జతచేరేసరికి, మరీ సంకుచితమై పోయింది దాని పరిధి ఇంతవరకు కవివ్యక్తి దానికి జనకుడైనా, శిష్య పాతకులు దానికి వరులవుతూ కన్నాన ఇప్పుడో? జనకుడూ భర్తా ఒకరే అయ్యారు రాసినవాడికేతప్ప, మిగతావారికి బోధపడే వీలు వైదొలగింది సంకేతాలు పూర్తిగా కవివ్యక్తిగత అనుభూతులనుండి మాత్రమే తీసుకోవడం మొదలైంది అందుచేత అవి పాఠకులకు పొడుపుకథలై మార్చుకున్నాయి అసలే పాఠకుల కొరతఉన్న కవిత్వానికి, పాఠకులే కరువౌతున్నారు శుద్ధంపలకరా పెళ్ళికొడకా అంటే, కవి గారు పోలుకంబాలు పెరికి పొయిలో పెట్టమంటున్నారు హృదయ సంతీపని కావలసిన కావ్యం ప్రాణాంతక పాషాణమౌతున్నది కళ్యాణికి మారుముఖారి విబడుతున్నది జీవితాన్ని కీర్తించడంగాక, మృత్యువుకు అభిషేకం చేస్తున్నాడు అందుచేత సాంఘిక సత్యానికి కావ్యతత్వానికి నేడు ఉప్పు నిప్పుగా పరిణమించింది

పూర్తిగా వ్యక్తిశే పరిమితమైపోయిన కావ్యం బతికేట్టా చచ్చేట్టా? ప్రచురణకర్తలు జంకక ఏంచేస్తారు? పాఠకులు కంటగించక ఏంచేస్తారు? కవి దరిచేరిగాక ఏంచేస్తాడు? అందు

శ్రీ కె. వి. రమణారెడ్డి

బేతాళ ఎడ్మండ్ విల్సన్‌వంటి పాశ్చాత్య విమర్శకుడు కూడా, కవి రోగిని పరీక్షించి, పెదాలు విరుస్తున్నాడు

ఏ అమెరికానో, ఫ్రాన్సునో, ఇంగ్లాండునో మనుష్యులో పెట్టుకొని, ఆంధ్ర కవిత్వానికి గూడా మృత్యువు ఆసన్నమౌతున్నదని అనేంత పెద్ద జాణ్ణి కాదు మనమింకా ధనస్వామ్య వ్యవస్థ ప్రారంభ దశలోనే ఉన్నాం మన భావజాలంకూడా ఇంకాపూర్తిగా రోగగ్రస్తం కాలేదు సర్రియలిజం వంటి పాశ్చాత్య రోగ క్రిములు రానూ వచ్చాయి, పోనూ పోయాయి చారిత్రక నిరాశ మన కవుల కప్పుడే రాబోసిన అగత్యమేమీ లేదు మన కవుల నిరాశ, అరువు తెచ్చుకొన్న సాజాకు నిరాశ మాత్రమేకాదు, వారి వ్యక్తిగత జీవితాల ఒడుదుడుకులుకూడా దీనిని కల్పించాయి వర్షాకాల గగనంలో చంద్రుడిమీదికి వచ్చిపోటేకచ్చి, కప్పి పుట్టేకప్పి, ఇంతలో మరొకపైపుకు దూసుకుపోయే మబ్బువంటిది తెలుగు యువకవులని నాకు కాబట్టి భయంలేదు

అయితే తెలుగు కవులకు ఒక విషయం గమనించాలి గేయకవిత్వం క్రమేపీ నిరాదరణకు లోనౌతున్నది కారణ మేమంటారు? రాసే విషయాలు రాసినా అరిగిపోయాయి ఇతివృత్తం మార్పు చెందడంలేదు అదే వేళ్ళ, అదే గుమాస్తా, అదే విప్లవం' రాసే పద్ధతి కూడా సహజ యారీకావడంలేదు పాటకు ఈ 'గేయం' ఏమాత్రం అనువుకావడం లేదు పోనీ పట్టి చదివించేటంత గట్టి పదకు ఉన్నదా అంటే అదీ కొరవడుతున్నది. చరణాలను తుంచి తెంచి నిలిపితే తప్ప, గద్యానికీ గేయానికీ భేదం తెలియడంలేదు గేయానికి ఒక రీతి, ఒక నీతి లేకుండాపోయాయి పద్యాలు వినివిని మచ్చికపడిన తెలుగు చెవులకు గేయమనేది విదేశీ వస్తువులకే వినిపిస్తున్నది అందుచేత మనకు ఒకనిర్మాణశిల్పం అత్యవసర మనిపిస్తున్నది మన పాఠకులు (ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే) పల్లెల్లో ఉన్నా, పట్నాల్లో ఉన్నా, ఇంకా భూస్వామ్యావశేషాల నుప్పిట్లో ఉన్నవాళ్లు వాళ్ళ భావజాలం కూడా ఇంకా పూర్తిగా ధనస్వామ్య 'నాగరికత'కు ధారాదత్తం కాలేదు బుర్రకథలకు చెవులు కోసుకొంటున్నారు కూచిపూడి భాగవతులకు గూడా గిరాకీ కల్పిస్తున్నారు అంటే, జానపద కళారూపాల చేవ యథాతథంగా ఉంది అని ప్రజాభిమానాన్ని నిలుపుకొన్నందుకు ఏమిటి కారణం? వాటి వస్తువేగాక, రీతి కూడా యావత్సమాజానికి సామాన్యమైనది జానపద కళాకారుడు మన సుఖదుఃఖాలను కడుపకలుగుతున్నాడంటే, జానపద కళారూపాలలో సమాజజీవనం స్పందిస్తున్నదని చెప్పవచ్చును కళాకారుని వ్యక్తిగత అనుభూతి మనమీద రుద్దడంలేదు మన అనుభూతులుకూడా అందులో నిక్షేపించి వున్నాయి కాబట్టి తెలుగు యువకవులని నాకు కాబట్టి భయంలేదు

అయితే తెలుగు కవులకు ఒక విషయం గమనించాలి గేయకవిత్వం క్రమేపీ నిరాదరణకు లోనౌతున్నది కారణ మేమంటారు? రాసే విషయాలు రాసినా అరిగిపోయాయి ఇతివృత్తం మార్పు చెందడంలేదు అదే వేళ్ళ, అదే గుమాస్తా, అదే విప్లవం' రాసే పద్ధతి కూడా సహజ యారీకావడంలేదు పాటకు ఈ 'గేయం' ఏమాత్రం అనువుకావడం లేదు పోనీ పట్టి చదివించేటంత గట్టి పదకు ఉన్నదా అంటే అదీ కొరవడుతున్నది. చరణాలను తుంచి తెంచి నిలిపితే తప్ప, గద్యానికీ గేయానికీ భేదం తెలియడంలేదు గేయానికి ఒక రీతి, ఒక నీతి లేకుండాపోయాయి పద్యాలు వినివిని మచ్చికపడిన తెలుగు చెవులకు గేయమనేది విదేశీ వస్తువులకే వినిపిస్తున్నది అందుచేత మనకు ఒకనిర్మాణశిల్పం అత్యవసర మనిపిస్తున్నది మన పాఠకులు (ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే) పల్లెల్లో ఉన్నా, పట్నాల్లో ఉన్నా, ఇంకా భూస్వామ్యావశేషాల నుప్పిట్లో ఉన్నవాళ్లు వాళ్ళ భావజాలం కూడా ఇంకా పూర్తిగా ధనస్వామ్య 'నాగరికత'కు ధారాదత్తం కాలేదు బుర్రకథలకు చెవులు కోసుకొంటున్నారు కూచిపూడి భాగవతులకు గూడా గిరాకీ కల్పిస్తున్నారు అంటే, జానపద కళారూపాల చేవ యథాతథంగా ఉంది అని ప్రజాభిమానాన్ని నిలుపుకొన్నందుకు ఏమిటి కారణం? వాటి వస్తువేగాక, రీతి కూడా యావత్సమాజానికి సామాన్యమైనది జానపద కళాకారుడు మన సుఖదుఃఖాలను కడుపకలుగుతున్నాడంటే, జానపద కళారూపాలలో సమాజజీవనం స్పందిస్తున్నదని చెప్పవచ్చును కళాకారుని వ్యక్తిగత అనుభూతి మనమీద రుద్దడంలేదు మన అనుభూతులుకూడా అందులో నిక్షేపించి వున్నాయి కాబట్టి తెలుగు యువకవులని నాకు కాబట్టి భయంలేదు

గ్రంథ సమీక్ష

జీర్ణవ్యాధులు - హేతువు, చికిత్స

రచన

డా॥ తోలేటి పేర్రాజు

వెల అయిదు రూపాయలు.

ప్రకాశకులు—

స్టూడెంట్సు హోమ్యో పబ్లిషింగు హౌస్, భీమవరం, (కృష్ణా జిల్లా)

డా॥ ఘటక్ వ్రాసిన 'క్రానిక్ డిసీజెస్' అను గ్రంథము ఆధారముగా, డా॥ పేర్రాజుగారు యీ పుస్తకమును వ్రాసినారు రచయిత ప్రభుత్వ వైద్య పరీక్షలకు వెళ్లువారిని దృష్టియందుంచుకొని, ప్రశ్నలు, సమాధానముల రూపంలో యీ గ్రంథమును రూపొందించియున్నారు

ప్రకృతి నతి బహు విచిత్రమైంది మానవుని ఎరుకతో నిమిత్తము లేకుండగనే, కొన్ని నిర్దిష్ట సూత్రములపై ప్రకృతి నడుచుచున్నది తన అధ్యయన వ్యాసంగములలో, నిరంతర పరిశోధనలలో మానవుడు ప్రకృతి నతి సూక్ష్మములను ఆకళింపు చేసుకొనుచున్నాడు ప్రకృతిని అదుపునకు తెచ్చి, ప్రకృతిపై ఆధిపత్యం వహిస్తున్నాడు

ప్రకృతిలో భాగమైన మానవశరీరం కూడా కొన్ని నిర్దిష్ట సూత్రములపై పని చేయుచున్నది వీటినికూడ మనం, మన పరిశోధనలలో తెలుసుకొనుచున్నాము

మానవ శరీరంలోని జీవశక్తి రోగక్రిములకు స్థావరము కల్పించకుండా బయటకు నెట్టివేస్తుంది తత్ఫలితముగానే చిడుము, జ్వరము, పడిశము, లివరు మొదలగు వివిధ వ్యాధుల రూపములలో రోగ క్రిమి నాశనము ప్రత్యక్షమగుచున్నది

పై వ్యాధుల రూపములో రోగ క్రిమినాశనం బహిర్ముఖమవడం ప్రాణి కోటికి ఒక వరదానమే రోగక్రిమినాశనం వ్యాధి రూపంలో అలా బహిర్ముఖ మవకపోయినచో, ప్రాణికోటి ఏనాడో తుడిచిపెట్టుకు పోయేది

అంతేకాక రోగక్రిమినాశనం, వ్యాధి రూపంలో బహిర్ముఖ మవడం అనే సూత్రానికి, సారూప్యౌషధ చికిత్సా సూత్రానికి తార్కిక సమన్వయం కుదురుచున్నది కాని పై ప్రకృతి సూత్రానికి, వైరూప్య చికిత్సా సూత్రానికి అట్టి సమన్వయం కుదురుటలేదు ఆచరణలో వైద్య యీ సత్యం అనేక వ్యాధుల చికిత్సలో బహిర్గత మవుచున్నది వైరూప్య సిద్ధాంత ప్రాతిపదికపై ఒక వ్యాధికి చికిత్స చేస్తే, అది కొంతకాలముపాటు మనుగుడ పడి, మరొక వ్యాధి రూపంలో బయల్పడుచునే యున్నది కాని దీనిని వైరూప్యసిద్ధాంత నిపుణులు మరొక నూతన వ్యాధిగా పేర్కొని చికిత్స చేయుట జరుగుచున్నది ఇట్టిది సారూప్యౌషధ సిద్ధాంత ప్రాతిపదికపై మాత్రం జరుగుట అసంభవము

సుఖవ్యాధుల విషయంలో చూస్తే యీ విషయం కొంత వేటు తెల్లవుతాగలదు అలోపతీయులు సవాయి పుండుకు చికిత్సచేసి పూర్తిగా నిర్మూలమైనదని చెప్పిన తర్వాతనే, ఆ రోగి రక్తము పరీక్షించగా వ్యాధిక్రిములు యింకను పొడగట్టుచున్నట్లు మన వైద్యులే అంగీకరించుచున్నారు.

ఈ సందర్భములోనే ఇంకొక విషయము పేర్కొనవలసి యున్నది ఒక కాలేజీవిద్యార్థికి మశూచికమువచ్చినది ఆ విద్యార్థితండ్రి ప్రారంభములో రెండు మూడు రోజులు హోమియోపైద్యము చేయించినాడు ఎందుచేతనో ఆస్మార్తుగా ఆ వైద్యము మాన్పించి, అలోపతి స్పెషలిస్టుచేత వైద్యము చేయించినాడు, రోగము ఉద్ధృతముగ నున్నది ఏమాత్రం కాలి లేకుండ శరీరమంతయు పొక్కులు లేచినవి చీము పట్టి యున్నవి ఆ దశలో ఆ స్పెషలిస్టు పెన్సిలిన్, లివరు ఎక్స్ట్రాక్టు మొదలగు యింజక్షన్లు యిచ్చినాడు రోగము అంతర్ముఖమైనది, పొక్కులు నల్లగా మాడిపోయినవి ఫలితముగా రోగి ప్రాణము కోల్పోవుట సంభవించినది ఇలాటి అనేక దుస్సంఘటనలను నిత్యం చూస్తూనే వున్నాము

ప్రస్తుతము బి సి జి వాక్సినేషను జాతీయ ప్రాతిపదికపై ఒక ఉద్యమ స్వరూపము తీసుకొన్నది కాని ఆచరణలో ఎంతవరకు ఫలితము కలుగగల

భావము సహజమైన మాత్రాఛందస్సులు కూడా మనం అమలు పెట్టవచ్చు

నేటి యుగంలో నిరాశకు తావు లేదు ఆదిమకాలంలో అరణ్యాలమీద, రాక్షసుల మీద, అశాస్త్రీయమీద మానవుడు సాధించిన విజయాలను బృహత్కావ్యాలలో (ఎపిక్) వర్ణించాయి ఇప్పుడు ఆర్థికారణ్యాలమీద, నరరూపరాక్షసులమీద, స్వార్థాహంకార ప్రవృత్తిమీద, అశేష జనసమూహాల అసంస్కృతిమీద, విశ్వాంతరాళంమీద, మానవుడు సాధిస్తున్న విజయాలకు తగిన బృహత్కావ్యాలు త్వరలో ఆవిర్భవిస్తాయి వ్యక్తిమాత్రుడికి పరిమితమైన గేయప్రక్రియ అంతర్ధానమౌతుంది కొత్తభావజాలం కొత్త ప్రక్రియలను సాధిస్తుంది

దశేది ఎవరికీ తెలియకున్నది ఒకసారి పరుగుచి సోకితే, రెండవసారి 70 శాతం కేసులలో వచ్చుటలేదు పరుగుచి టీకాలు కొంతవరకు వ్యాధి నిరోధకశక్తిని పెంపొందించగలవేగాని పైవిషయమునుబట్టి తెలుసుకొనగలుగుతున్నాం

కాని ఒకసారి క్షయవ్యాధి సోకిన తరువాత, దానికి తిరిగి ఆ వ్యాధి రాదనే గ్యారంటీ లేకపోగా, రాకడానికే ఎక్కువ అవకాశము కలదు అతనిలో విడిచిపెట్టకుండా, అతని కుటుంబము నకు కూడ ఎప్పుడైనను క్షయవ్యాధి సోకగల అవకాశమున్నది ఇట్టి స్థితిలో ఆరోగ్యవంతులనిలో క్షయవ్యాధి క్రిములను ఏ మోతాదులోనైనా గానివ్వండి, ప్రవేశపెట్టుటద్వారా క్షయ వ్యాధి సోకకుండ ఎట్లు కాపాడగలరో తెలియకున్నది క్షయక్రిములు రోగకారకములగాని, మరూచి క్రిములకలే రోగ నిరోధకములు కావు గదా! ఈ విషయమును విజ్ఞులు ఆలోచించవలసియున్నది దీని ఫలితములపై యింకను పరిశోధనలు జరుపవలసి యున్నది

వీటన్నిటిని బట్టి వైరూప్య చికిత్సా పద్ధతులకంటే, సారూప్యచికిత్సా పద్ధతులే ప్రకృతి నతి సూక్ష్మములతో సమన్వయము పొందుచున్నట్లు తెలియుచున్నది. మానవుని ఆరోగ్యమును తీర్చి దిద్ది, దీర్ఘాయుర్దాయవంతులను చేయగలవి సారూప్య చికిత్సాపద్ధతులేనని తేలుచున్నది

అయిదు అధ్యాయములుగా విభజించి వ్రాసిన యీ సిద్ధాంత గ్రంథములో సోరా, సిఫిలిస్, సైకోసిస్ మియాజములను, ఆయా మియాజములను తెలియజేయు వివిధ లక్షణములను, ప్రతి మియాజముపై పనిచేయు ఔషధ పట్టికను, చికిత్సలో వైద్యానకు తలయు తదితర విషయములను వివరించి, జీర్ణ వ్యాధుల చికిత్సలో వైద్యునకు మార్గదర్శకముగా నుండునట్లు ఈ గ్రంథాన్ని రూపొందించారు రచయిత వీరి కృషి శ్లాఘనీయము

—భమిడి విశ్వేశ్వరశర్మ

ప్రశాంతి నిలయం

రచన శ్రీ వేమూరి వెంకటేశ్వర్లు బి ఏ, బి ఎల్ వెల రెండు రూపాయలు ప్రతులకు - రచయిత పేర, రేపల్లె, గుంటూరు జిల్లా

అనంతపురంజిల్లా పుట్టపర్తి అనే పూర్వాశ్రమంలో సత్యసాయి బాబా అనే యోగి వున్నారు ఇది ఆయన జీవిత చరిత్ర మహిమల సంకలనం

చిత్రరంగం

కళ - కళాకారుడు

మనం కళలను గురించి చర్చించినంతగా కూడా కళాకారులను గురించి చర్చించం ఇంటికప్పెక్కినవాడు అందరికళ్లా పడ్డట్టే, అహమాయిత్యం చేసిగాని, అందరి దృష్టినీ ఆకట్టే కొత్త మార్గాలు తొక్కిగాని, శిష్యగణం చేత ప్రచారం చేయించుకుని అధిక సంఖ్యాకుల విశ్వాసాలను గట్టిగా బలపరిచో, నిజంగా ప్రతిభ ఉండో పైకి తోసుకువచ్చిన కళాకారుణ్ణి ఆరాధించటం తప్ప సంఘం కళను పట్టించుకున్నంతగా కళాకారుణ్ణి పట్టరిచుకోదు

కాని కళాకారుడు కిలం కాదు, తుంచే కాదు, స్వరస్థాయాలు కాదు - మనిషి; సంఘంతో నిర్దిష్టమైన సంబంధాలు కలిగి, ఒక నిర్దిష్ట ప్రయోజనాన్ని ఆశించి తన సృజనను ప్రయోగించి కళను సృష్టించే మనిషి. ఈ పరిస్థితిలో కళాకారుడిని గురించీ, కళా సృష్టిని గురించీ ఇటీవల నేను చదివిన కొన్ని విషయాలు - సిద్ధాంతాలు - ఆశ్చర్యకరంగా ఉన్నాయి

ఈ సిద్ధాంతం చూడండి కళాకారుడు కళా సృష్టి చేసేటప్పుడు మాత్రమే ఒక ప్రత్యేక వ్యక్తిగా ఉంటాడు కళను అంచనాకట్టేటప్పుడు కళాకారుడి జీవితాన్ని పరిగణించకూడదు కళలోఉన్న గొప్పతనాన్ని మాత్రమే అంచనాకెయ్యాలి కళకు వేర వ్యక్తిత్వం ఉండాలి

ఈ ధోరణిని పనిపెట్టుకుని సమర్థించటానికి ప్రయత్నించినా నేను కొంతవరకే విజయం పొందగలుగుతాను ఆ పరిమితి నూహించి అటు తరువాత ఈ ధోరణివల్ల కలిగే నష్టాలు పేర్కొంటాను

అనురాధపురి శిల్పాలు మొదలైన ప్రాచీన శిల్పాలు తయారుచేసినవారికి మనకు తెలియదు అజంతా చిత్రాలను చూసి ఆనందించేవారంతా ఆ చిత్రకారుల జీవితా లెలాటివనీ అడిగి తెలుసుకోనవసరంలేదు అట్లాగే ప్రాచీన కవులూ, వారి చరిత్రలూ మరుగైపోయినా వారి గ్రంథాలు నేటికీ నిలిచివున్నాయి వాటిని మనం నిరాక్షేపణగా చదివి ఆనందిస్తున్నాం ఈ దృష్టితో చూస్తే కళాకారుడి జీవితానికీ, కళకూ ముడిపెట్టటంలో అర్థం లేదనిపిస్తుంది

అయితే ఈ దృష్టిథాన్నే ప్రమాణంగా పెట్టుకుంటే ఏం జరుగుతుంది ఒక సమాధిలాటి స్థితిలోకివెళ్ళి కళాకారుడు కళను సృష్టించి, ప్రపంచం మీద వదులుతాడు అది అతడి జీవితాన్ని ఏవిధంగానూ ప్రతిబింబించదు - ప్రతిబింబించనవసరంలేదు ఆ కళాకారుడు లోభియై ఉండి దాతృత్వాన్ని ఆశాశాని కెత్తవచ్చు జేబుదొంగ అయిఉండి జేబుభిక్షాన్ని ఉపదేశించవచ్చు స్త్రీ లంపటుడై ఉండి ఇంద్రియ నిగ్రహాన్ని ఘనంగా చిత్రించవచ్చు అతనికళ ఘనమైనదికావచ్చు, అతను నీచుడు కావచ్చు

కళాకారుడికి "పాక్కు" ఉంటే కళాస్వాదకుడికికూడా ఉండితీరాలి అతను కూడా ఒక "సమాధి"లోకివెళ్ళి కళను ఆనందించి తిరిగి తన నిత్యజీవితంలో అడుగుపెడతాడు ఆ కళయొక్క ప్రభావం వాడిపైన ఉండకపరమేముంది? కళాకారుడికి, జీవితానికి విలక్షణంగా ఉన్నట్టే సాంఘిక జీవితానికూడా విలక్షణంగాఉండి ఆరాధనీయం గాకచ్చు నన్నమాట! క్రియకు కళ నిష్ప్రయోజనం!

కళనిష్ప్రయోజనమే అయితే దాని యొక్క ఉచ్చనీచాలు నిర్ణయించటానికి ప్రమాణాలేమి ఉంటాయి అన్న ప్రశ్నకలుగుతుంది. దీనికి సరి అయిన సమాధానం లేదు

కళ నిష్ప్రయోజనమని వాదించే వాళ్ళుకూడా దానికి కొన్ని మానసిక, ఆధ్యాత్మిక మహత్తులు అంటగడతారు గదా అది "ప్రక్షాళనం" చేస్తుంది "పునీతం చేస్తుంది" అని చెబుతారు కళ కు యిచే ఆశయమనుకున్నప్పటికీ అది కళాకారుణ్ణి ప్రక్షాళనచేసి పునీతుణ్ణి చేస్తుందన్న ప్రశ్న కలుగుతుంది ఈ ఊబిలో దిగబడే కంటే కళకు జీవితంతో సంబంధం లేదనీ, అందులో ఉచ్చనీచాలు లేవనీ అనుకోటమే తేలికైనపని కానికళాకారుణ్ణి చెప్పకోనే వాడెవడూ ఈ మాట అనే స్థితికి దిగజారడు

కళాకారుడి జీవితానికీ, కళకూ ముడిపెట్టరాదనుకోవటంలోనే అసలు పొరపాటున్నది ఈ రెంటికీ సంబంధం ఉండటమే కాక చాలా సన్నిహిత సంబంధం ఉన్నది కళాసృష్టికి ప్రేరణ ఇచ్చేది జీవితం, కళకూ కళాకారుడి జీవితానికి కూడా రూపం కల్పించేది అతని సాంఘిక భావాలు కళాకారుడు ఆత్మద్రోహం చేసుకోవటం సాధ్యం కాదని నేననను సంసార లంపటంలో నుంచి బయట పడటానికి అణుమాత్రమైనా ప్రయత్నం చెయ్యనివాడు అత్యుత్తరమైన వేదాంతాన్ని తన రచనల్లో ప్రకటింపవచ్చు అంతకంటే కూడా రెట్టింపు "లౌకికులు" భేషని పెచ్చుకోవచ్చు కాని ఇటువంటి కళాకారులూ, వాళ్ళ కళలూ ఒక్కటికి ఉత్తరుస్థాయి నందుకోలేవు ఆ కళలలో ఉండే "వంచన" సరుకాలికులు అర్థం చేసుకోకపోతే తరువాత వాళ్లయినా కళలో కళాకారుడికి చిత్తశుద్ధి లోపించటం కనిపెట్టకపోరు కొద్దిరుంది అమాయకులు "ఉదాత్తమం"గా గణించిన కళాకృతులు కాల గర్భంలో లీనంకావటం జరిగింది చిత్తశుద్ధితో సృష్టించిన కళలు జీవించే ఉన్నాయి

కళలంటే అభిమానంగలవారు కళాకారుడి ఆత్మవంచనకు, పరవంచనకు అవకాశం కల్పించే సిద్ధాంతాలను చేయరాదు పోతనగారి భాగవతం ఈనాటి జీవితానికి ప్రమాణగ్రంథం కాకపోవచ్చు కాని పోతన చిత్తశుద్ధి భాగవతంనిండా కనిపిస్తుంది త్యాగరాజు భక్తిగురించీ, నన్నయభట్టు, తిక్కన సోమయాజుల సంఘ శ్రేయోభిలాషా, అజంతా చిత్రకారుల మతాభిమానమూ కంకించటానికి ఎవరికీ హక్కుండదు వ్యాపారకళల సృష్టించేవారి మాట చెప్పలేం గానివీకళలింకంగారూ, అప్పారావుగారూ తమ రచనలను తమ జీవితాలనుంచి వేరుచేయటాన్ని గురించి ఏమనుకుంటారో మనం ఊహించకచ్చు మన ఎదుట చలంగారు కనుపడటం నుంచి

భావకుడు సహజమైన మాత్రాఛందస్సులు కూడా మనం అమలు పెట్టవచ్చు

నేటి యుగంలో నిరాశకు తావు లేదు ఆదిమకాలంలో అరణ్యాలమీద, రాక్షసుల మీద, అశాస్త్రీయమీద మానవుడు సాధించిన విజయాలను బృహత్కావ్యాలలో (ఎపిక్) వర్ణించాయి ఇప్పుడు ఆర్థికారణ్యాలమీద, నరరూపరాక్షసులమీద, స్వార్థాహంకార ప్రవృత్తిమీద, అశేష జనసమూహాల అసంస్కృతిమీద, విశ్వాంతరాళంమీద, మానవుడు సాధిస్తున్న విజయాలకు తగిన బృహత్కావ్యాలు త్వరలో ఆవిర్భవిస్తాయి వ్యక్తిమాత్రుడికి పరిమితమైన గేయప్రక్రియ అంతర్ధానమౌతుంది కొత్తభావజాలం కొత్త ప్రక్రియలను సాధిస్తుంది

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

తాను ఆ పరిమితి నూహించి అటు తరువాత ఈ ధోరణివల్ల కలిగే నష్టాలు పేర్కొంటాను

అనురాధపురి శిల్పాలు మొదలైన ప్రాచీన శిల్పాలు తయారుచేసినవారికి మనకు తెలియదు అజంతా చిత్రాలను చూసి ఆనందించేవారంతా ఆ చిత్రకారుల జీవితా లెలాటివనీ అడిగి తెలుసుకోనవసరంలేదు అట్లాగే ప్రాచీన కవులూ, వారి చరిత్రలూ మరుగైపోయినా వారి గ్రంథాలు నేటికీ నిలిచివున్నాయి వాటిని మనం నిరాక్షేపణగా చదివి ఆనందిస్తున్నాం ఈ దృష్టితో చూస్తే కళాకారుడి జీవితానికీ, కళకూ ముడిపెట్టటంలో అర్థం లేదనిపిస్తుంది

అయితే ఈ దృష్టిథాన్నే ప్రమాణంగా పెట్టుకుంటే ఏం జరుగుతుంది ఒక సమాధిలాటి స్థితిలోకివెళ్ళి కళాకారుడు కళను సృష్టించి, ప్రపంచం మీద వదులుతాడు అది అతడి జీవితాన్ని ఏవిధంగానూ ప్రతిబింబించదు - ప్రతిబింబించనవసరంలేదు ఆ కళాకారుడు లోభియై ఉండి దాతృత్వాన్ని ఆశాశాని కెత్తవచ్చు జేబుద్రోహి అయిఉండి జేబుభిక్షాన్ని ఉపదేశించవచ్చు స్త్రీ లంపటుడై ఉండి ఇంద్రియ నిగ్రహాన్ని ఘనంగా చిత్రించవచ్చు అతనికళ ఘనమైనదికావచ్చు, అతను నీచుడు కావచ్చు

కళాకారుడికి "పాక్కు" ఉంటే కళాస్వాదకుడికికూడా ఉండితీరాలి అతను కూడా ఒక "సమాధి"లోకివెళ్ళి కళను ఆనందించి తిరిగి తన నిత్యజీవితంలో అడుగుపెడతాడు ఆ కళ

అరకులోయలో పట్టు పరిశ్రమ అభివృద్ధికిగల అవకాశాలు

తృతీయ ప్రణాళికలో 300 ఎకరాలలో మల్బరీచెట్లు పెంచాలని సూచన

విశాఖపట్నంజిల్లా అరకులోయలో పట్టుపరిశ్రమాభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని ఈ వ్యాస రచయిత తెలియజేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికలో కనీసం 300 ఎకరాలలో నైనా మల్బరీ చెట్లు పెంచడానికి పూనుకోవాలని సూచిస్తున్నారు

అరకులోయ విశాలమైన అటవీ ప్రాంతం ఇది విశాఖపట్నం జిల్లాలో సముద్రమట్టానికి 3000 అడుగుల ఎత్తున వున్నది తూలోయలో వర్షపాతం ఎక్కువ ఇది మల్బరీ వ్యవసాయానికి, పట్టుపరిశ్రమకు చాలా అవసరం ఈ లోయలో పాడుచేయని బురదనేల 10 వేలఎక